'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 84 | ఆదివారం | 8.11.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 84 | Sunday | 8.11.2026 | Pages: 8 | Rate: 2





- ప్రధాని మోదీకి అసలైన సవాల్
- కాంగ్రెస్‌తో కలిసి తలపడుతున్న ఎస్పీ
- గెలుపుకోసం చెమటోడుస్తున్న బీజేపీ
- ఉత్కంఠ రేపుతున్న సెమీఫైనల్ వార్

యూపీ బీపీ

7లో..

సమరోత్సాహంలో రాహుల్

దేశ రాజకీయాల దిశను మార్చే శక్తి ఉన్న ఉత్తరప్రదేశ్‌లో మరో మహా రాజకీయ సమరానికి రంగం సిద్ధమవుతోంది. ఒకప్పుడు బీజేపీ విజయాలకు తిరుగులేని వేదికగా నిలిచిన యూపీలో ఇప్పుడు సమీకరణాలు మారుతున్నాయా? 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన ఊపుతో అఖిలేశ్ యాదవ్ దూకుడు పెంచుతుంటే.. యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. మోదీ సొంత నియోజకవర్గం వారణాసిలో ఎస్పీ విజయాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య నువ్వానేనా అన్నట్లు సాగిన పోటీ.. రాజకీయ వేడిని మరింత పెంచాయి. మరోవైపు దళిత ఓటు కోసం బీజేపీ, ఎస్పీ, మాయావతి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. రామమందిరం అంశం బీజేపీకి మళ్లీ రాజకీయ బలంగా మారుతుందా? మైనస్ అవుతుందా? ప్రజా సమస్యలే ఎన్నికల ఎజెండాను నిర్దేశిస్తాయా? కాంగ్రెస్‌తో అఖిలేశ్ బంధం నిలుస్తుందా? రాహుల్ చెలిమి గెలుపునకు బాటలు వేస్తుందా? అమిత్ షా వ్యూహాలు, యోగి నాయకత్వం ఏ దిశగా సాగుతాయి? 2027 యూపీ ఎన్నికలు కేవలం రాష్ట్ర అధికార పోరేనా? లేక రాహుల్-మోదీ రాజకీయ ఆధిపత్యానికి మరో కీలక వేదికగా మారనున్నాయా? ఈ ప్రశ్నల వెనుక దాగిన కుల సమీకరణాలు, రాజకీయ వ్యూహాలు, అధికార లెక్కలపై ప్రత్యేక విశ్లేషణ..!

అగ్రికల్చర్ వర్సిటీలో ప్రకంపనలు





వీసీపై ఆరోపణలతో నిరసనలు!

ప్రొఫెసర్ అంటే విద్యార్థులకు మార్గదర్శి. విద్యాసంస్థ అంటే విజ్ఞానానికి నిలయం. కానీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఇప్పుడు ఇవే ప్రశ్నార్థకంగా మారాయి. వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై ఓ మహిళా ప్రొఫెసర్ చేసిన వేధింపుల ఆరోపణలు విశ్వవిద్యాలయంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. తనను వ్యక్తిగతంగా కలవాలని ఒత్తిడి చేయడంతో పాటు, మాట వినకపోతే బదిలీ చేస్తానని బెదిరించారని ఆమె వెల్లడించడం వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. మరోవైపు వీసీకి మద్దతుగా కొందరు ప్రొఫెసర్లు వ్యవహరిస్తున్నారని, బాధితురాలిపైనే ఒత్తిడి తెస్తున్నారని తోటి మహిళా ప్రొఫెసర్లు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు, పరిశోధకులు కూడా రోడ్డెక్కి నిరసన గళం వినిపిస్తున్నారు. యూనివర్సిటీలో సిండికేట్ వ్యవహారాలు నడుస్తున్నాయని, విద్యా వాతావరణం దెబ్బతింటోందని విద్యార్థులు మండిపడుతున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని, ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు వివాదం ఏమిటి? మహిళా ప్రొఫెసర్ ఏం ఆరోపించారు? విద్యార్థులు ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు? ఈ మూడు కోణాల్లో అగ్రికల్చర్ వర్సిటీలో జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక కథనం. (వివరాలు 2లో..)



ప్రొఫెసర్లా.. బ్రోకర్లా? వర్సిటీలో సిండికేట్ విద్యార్థులు ఆగ్రహం

ట్రాన్స్‌ఫర్ చేస్తానని బెదిరింపులు! వీసీపై మహిళా ప్రొఫెసర్ ఆరోపణలు

సిగ్గు సిగ్గు.. వీసీకి మద్దతా? ఒక్కొక్కరి పేర్లు బయటపెడతాం! మహిళా ప్రొఫెసర్ హెచ్చరిక



» 30 లక్షల దీపాలతో ఆధ్యాత్మిక వైభవం!
» ప్రపంచాన్ని ఆకట్టుకున్న దీపోత్సవం
» సరయూ తీరాన వెలుగుల ఉత్సవం

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య మరోసారి ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచింది. దీపావళి పర్వదినానికి ముందుగా శనివారం నిర్వహించిన 10వ దీపోత్సవం కనుల పండువగా సాగింది. సరయూ నది తీరంలోని 56 ఘాట్‌లను ఏకంగా 30 లక్షలకు పైగా మట్టి దీపాలతో అలంకరించేందుకు ఏర్పాట్లు చేశారు. వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలిరావడంతో అయోధ్యలో పండుగ వాతావరణం నెలకొంది. (వివరాలు 3లో..)

పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు

» లబ్ధిదారులతో పండుగ వేడుకలు
» ఇందిరమ్మ కుటుంబాలతో సంబరాలు!

రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే చిరునామా అని పేర్కొన్నారు. (2లో..)

నకిలీ ఐఫోన్ల దందా

హైదరాబాద్‌లో యువకుడి అరెస్ట్!
అసలు ఫోన్లంటూ నకిలీ విక్రయాలు

హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థ ఆపిల్ ఉత్పత్తుల పేరుతో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్న యువకుడిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. (3లో..)

వెయ్యి రూపాయల కానుకతో వల

దీపావళి కానుక పేరుతో సైబర్ ఎర
వాట్సాప్‌లో నకిలీ సందేశాలు
ప్రజలకు సజ్జనార్ హెచ్చరిక

దీపావళి పండుగను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు తెరతీశారు. (3లో..)


2లో..

మేడిగడ్డలో పాతిపెట్టాలి

కాళేశ్వరం కూలినా బాధ్యత లేదా?


- సంక్రాంతి తర్వాత నియోజకవర్గాలకు
- బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్!

మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంపై ఒకప్పుడు గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు బ్యారేజీ దెబ్బతింటే బాధ్యత తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. మేడిగడ్డ వద్ద వారిని పాతిపెట్టడమే సరైన శిక్ష అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొడంగల్‌లోని హకీంపేటలో నిర్వహించిన రైతుమేళా, అగ్రి ఎక్స్‌పో, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోలను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి, పేరు, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం నిర్మించారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం ఆ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం పేరుతో అన్ని నియోజకవర్గాలు పర్యటిస్తానని రేవంత్ చెప్పారు.

పారిశ్రామిక ప్రగతి పరవళ్లు

పెట్టుబడులకు కొత్త కేంద్రం
ఉద్యోగాలకు బంగారు బాట
కొడంగల్ అభివృద్ధిపై సీఎం

కొడంగల్‌ను రాష్ట్రంలోనే ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కొడంగల్ రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్) ఇండస్ట్రియల్ హబ్‌తో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని, వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ హబ్ ఆవిష్కరణ సందర్భంగా దాదాపు 100 మంది పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. (2లో..)




2లో..

ఎత్తిపోతల టెండర్లలో అక్రమాలు

పొంగులేటి సంస్థకే ప్రయోజనం?
మంత్రిపై కేటీఆర్ ఆరోపణలు

కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ పనుల కోసం ప్రభుత్వం టెండర్లు పిలవగా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన సంస్థ కూడా పోటీలో పాల్గొందని పేర్కొన్నారు. మిగతా సంస్థలు కేవలం పోటీ ఉన్నట్లు చూపించేందుకు మాత్రమే రంగంలోకి దిగాయని, వాటికి సరైన సామర్థ్యం లేదని కేటీఆర్ విమర్శించారు.

డిండి ప్రాజెక్టుపై కవిత ప్రశ్నలు

గోదావరి జలాలే శాశ్వత పరిష్కారం!
సాగునీటి ప్రణాళికలపై నిలదీత

కృష్ణా, గోదావరి వంటి రెండు జీవనదులు సమీపంలో ఉన్నా నల్లగొండ జిల్లాలో తాగునీటి, సాగునీటి కష్టాలు ఎందుకు కొనసాగుతున్నాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. శనివారం డిండి రిజర్వాయర్‌ను సందర్శించిన ఆమె, నీటి ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. (వివరాలు 2లో..)

2లో..

దీపావళి కానుకగా కొత్త పింఛన్లు

- 4.5 లక్షల మందికి చేయూత భరోసా
- కొడంగల్‌లో పింఛన్ల పంపిణీకి శ్రీకారం

తెలంగాణలో అర్హులైన మరో 4.5 లక్షల మందికి ప్రభుత్వం దీపావళి కానుకగా కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన కొందరు లబ్ధిదారులకు స్వయంగా పింఛను మంజూరు పత్రాలను అందజేయనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విడతలవారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారు.

ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు

మంచి ధరకు అమ్ముకునే అవకాశం
నష్టాలకు చెక్.. రైతులకు ధరల భరోసా!

రైతులు పండించిన వరి ధాన్యానికి మెరుగైన ధర లభించేలా తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పంట కోత తర్వాత ధాన్యం పాడవకుండా, నాణ్యత తగ్గకుండా ఎక్కువ కాలం భద్రపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక ధాన్య నిల్వ కేంద్రాలు (సైలోలు) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. శనివారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ప్రతిపాదనలను పరిశీలించారు. (వివరాలు 2లో..)



అగ్రికల్చర్ వర్సిటీలో ప్రకంపనలు

వీసీపై ఆరోపణలతో నిరసనలు!



ప్రొఫెసర్లా.. బ్రోకర్లా?

- వర్సిటీలో సిండికేట్
- విద్యార్థులు ఆగ్రహం

మహిళా ప్రొఫెసర్‌పై వేధింపుల ఆరోపణల నేపథ్యంలో వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, పరిశోధకులు, యూనివర్సిటీ సిబ్బంది ఆందోళనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి రేవంత్ తీవ్రంగా స్పందించారు. వర్సిటీలో కొందరు ప్రొఫెసర్లు సిండికేట్‌గా ఏర్పడి విద్యాసంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని రేవంత్ ఆరోపించారు. ప్రొఫెసర్ల ముసుగులో బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నవారిని గుర్తించి విచారణ జరపాలని, తప్పు చేసినట్లు తేలితే శాశ్వతంగా తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన గురువులకే వేధింపులు ఎదురైతే రేపటి తరాలకు ఎలాంటి సందేశం వెళ్తుందని ప్రశ్నించారు. యూనివర్సిటీ పరిపాలనా భవనాల నిర్వహణపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యాసంస్థల్లో నైతిక విలువలు కాపాడాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ట్రాన్స్‌ఫర్ చేస్తానని బెదిరింపులు!

వీసీపై మహిళా ప్రొఫెసర్ ఆరోపణలు

ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన బాధిత మహిళా ప్రొఫెసర్ తనకు ఎదురైన అనుభవాలను వివరించారు. మొదట వీసీ అల్దాస్ జానయ్యను తండ్రిలాంటి వ్యక్తిగా భావించానని, ఆయన మాట్లాడిన మాటల వెనుక ఉద్దేశాన్ని తొలుత అర్థం చేసుకోలేకపోయానని చెప్పారు. తనతో బయటకు రావాలని, కొంత సమయం గడపాలని పదేపదే ఫోన్ చేసినట్లు ఆరోపించారు. హైదరాబాద్‌లో పరిచయస్తులు ఉంటారని, మరోచోట కలిస్తే ఎవరూ ఉండరనే ఉద్దేశంతో మాట్లాడారని ఆమె వెల్లడించారు. పదేపదే పిలవడంతో భయపడి ఓ సహోద్యోగితో పాటు పీహెచ్‌డీ విద్యార్థినిని వెంట తీసుకెళ్లినట్లు తెలిపారు. అక్కడ కూడా తనను త్వరగా వచ్చేయాలని సూచించారని ఆరోపించారు. బదిలీ పేరుతో బెదిరింపులు? తన భర్త అబుదాబిలో ఉంటారని, చిన్న పిల్లలు ఉన్నారని ప్రస్తావిస్తూ, తన మాట వినకపోతే బదిలీ చేస్తానని వీసీ బెదిరించినట్లు ఆమె ఆరోపించారు. వీసీకి రాజకీయ, ఆర్థిక పలుకుబడి ఉందని తెలిసి భయాందోళనకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు.

సిగ్గు సిగ్గు.. వీసీకి మద్దతా?

- ఒక్కొక్కరి పేర్లు బయటపెడతాం!
- మహిళా ప్రొఫెసర్ హెచ్చరిక

మహిళా ప్రొఫెసర్‌కు మద్దతుగా నిలిచిన మరో మహిళా ప్రొఫెసర్ యూనివర్సిటీ యాజమాన్యంపై ప్రశ్నలు సంధించారు. వీసీ తప్పు చేశారని తాము ముందుగానే నిర్ధారించడం లేదని, అయితే ఆరోపణలు బయటకు వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు కాలేదని నిలదీశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బాధితురాలితో పాటు ఆమె కుటుంబ సభ్యులపైనా ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. కొందరు ప్రొఫెసర్లు వీసీకి క్షమాపణ చెప్పాలని బాధితురాలిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో మద్దతుగా నిలుస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల పేర్లను ఒక్కొక్కటిగా బయటపెడతామని హెచ్చరించారు. వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వీసీ విచారణ నిష్పక్షపాతంగా జరిగేందుకు తాత్కాలికంగా విధులకు దూరంగా ఉండాలని డిమాండ్ చేశారు. నిరసనల్లో పాల్గొనే విద్యార్థుల హాస్టల్ వసతి రద్దు చేస్తామనే హెచ్చరికలు కూడా ఆమోదయోగ్యం కాదన్నారు. శాంతియుత నిరసనలకు అవకాశం కల్పించాలని కోరారు. మొత్తంగా అగ్రికల్చర్ వర్సిటీ వివాదం ఇప్పుడు వ్యక్తిగత ఆరోపణల స్థాయిని దాటి విద్యార్థుల భవిష్యత్తు, మహిళల భద్రత, యూనివర్సిటీ పాలనా వ్యవస్థపై కీలక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

మేడిగడ్డలో పాతిపెట్టాలి

- కాళేశ్వరం కూలినా బాధ్యత లేదా?
- సంక్రాంతి తర్వాత నియోజకవర్గాలకు
- బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్!



మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంపై ఒకప్పుడు గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు బ్యారేజీ దెబ్బతింటే బాధ్యత తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలదీశారు. మేడిగడ్డ వద్ద వారిని పాతిపెట్టడమే సరైన శిక్ష అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొడంగల్‌లోని హకీంపేటలో నిర్వహించిన రైతుమేళా, అగ్రి ఎక్స్‌పో, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోలను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి, పేరు, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం నిర్మించారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం ఆ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం పేరుతో అన్ని నియోజకవర్గాలు పర్యటిస్తానని రేవంత్ చెప్పారు.

నీళ్లు లేవు.. ప్రాజెక్టులు పనిచేయవు!

మేడిగడ్డలో నీటి నిల్వ లేకపోవడంతో కన్నెపల్లి పంపులు పనిచేయని పరిస్థితి ఏర్పడిందని సీఎం వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ నీటిని నిల్వ చేయలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం తమ ఘనతగా చెప్పుకున్న నేతలు, ఇప్పుడు జరిగిన నష్టానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం ప్రజలు ఓటు వేయలేదనే అక్కసుతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. నేరెళ్లలో దళితులపై వేధింపులు, గిట్టుబాటు ధర అడిగిన రైతులకు ఖమ్మంలో బేడీలు వేసిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. కొడంగల్ అభివృద్ధిని చూసి కొన్ని పత్రికలు విషప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. లగచర్లలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రతిపక్షాలు రైతులను భయపెట్టాయని, వాస్తవానికి ఢిల్లీ, నోయిడా తరహాలో హైదరాబాద్‌లగచర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

కొడంగల్‌కు రూ.10 వేల కోట్ల అభివృద్ధి

కొడంగల్ నియోజకవర్గానికి గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, ప్రాజెక్టులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ నెల 9న రూ.10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందిస్తున్నామని తెలిపారు. లగచర్లలో పెట్టుబడులకు పెద్ద కంపెనీలు ముందుకొస్తున్నాయని వెల్లడించారు. హకీంపేటలో 250 ఎకరాల్లో విద్యాసంస్థలన్నీ ఒకేచోట ఉండేలా ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని చెప్పారు. తాండూరు కందిపప్పుకు అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని ప్రశంసించారు.

ఎల్‌నినోను ఎదుర్కొందాం.. రైతులకు సూచన

రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యమివ్వాలని సీఎం సూచించారు. జులై వరకు వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి రైతులు నష్టపోవద్దని సూచించారు. ప్రజల కోసం మూడేళ్లుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, సాగునీటి పొదుపు, పరిశ్రమల స్థాపన, ప్రాంతీయ అభివృద్ధే ప్రభుత్వ ప్రాధాన్యాలని స్పష్టం చేశారు.

పారిశ్రామిక ప్రగతి పరవళ్లు

- పెట్టుబడులకు కొత్త కేంద్రం
- ఉద్యోగాలకు బంగారు బాట
- కొడంగల్ అభివృద్ధిపై సీఎం

ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, వస్త్ర, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడంగల్‌తోనే తన గుర్తింపు, ఆత్మగౌరవం ముడిపడి ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక హబ్‌గా మార్చడం తన కల అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

రేడియల్ రోడ్డుతో తగ్గనున్న ప్రయాణ సమయం

కొడంగల్ పారిశ్రామిక అభివృద్ధికి రవాణా సదుపాయాలు కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా 2027 డిసెంబర్ నాటికి శంషాబాద్ నుంచి కొడంగల్ వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తామని సీఎం ప్రకటించారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కొడంగల్‌కు కేవలం 70 నిమిషాల్లో చేరుకోవచ్చని వివరించారు. విదేశీ పెట్టుబడిదారులు పరిశ్రమల ఏర్పాటుకు విమానాశ్రయాల నుంచి ఉన్న దూరాన్ని ప్రధానంగా పరిగణిస్తారని తెలిపారు. చందన్‌వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలను పారిశ్రామిక క్లస్టర్లుగా అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సమీపంలో ఉండటం కొడంగల్‌కు వ్యూహాత్మక ప్రయోజనమని పేర్కొన్నారు.

పరిశ్రమలతోపాటు విద్యకు ప్రాధాన్యం

పారిశ్రామిక అభివృద్ధితో పాటు భావితరాలకు నాణ్యమైన విద్య, వృత్తినైపుణ్య శిక్షణ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం వెల్లడించారు. ఇందులో భాగంగా 250 ఎకరాల్లో కొడంగల్ విద్యా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రేర్ పారిశ్రామిక కేంద్రంతో పాటు వస్త్ర పరిశ్రమల పార్కు, పరిశ్రమల అభివృద్ధి కేంద్రాలు, చిన్న పరిశ్రమల సముదాయాలను సీఎం ప్రారంభించారు. అన్ని నియోజకవర్గాల్లో ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, టాటా సంస్థ సహకారంతో విద్యార్థులకు శిక్షణ అందిస్తామని తెలిపారు. యువభారత్ నైపుణ్య విశ్వవిద్యాలయం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కోర్సులను ప్రవేశపెడతామన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన రహదారులు, విద్యుత్, నీరు వంటి మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ సహకారాన్ని నిరంతరం అందిస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు, విద్య, నైపుణ్యాభివృద్ధిని ఒకే వేదికపైకి తీసుకొచ్చి కొడంగల్‌ను సమగ్ర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

దీపావళి కానుకగా కొత్త పింఛన్లు

- కొడంగల్‌లో పింఛన్ల పంపిణీకి శ్రీకారం



అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విడతలవారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారు. కొత్తగా ఎంపికైన వారందరికీ ఈ నెల నుంచే పింఛను సొమ్ము అందనుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొననున్నారు. పండుగ వేళ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది.

ఆరు లక్షల దరఖాస్తుల పరిశీలన

వాస్తవానికి కొత్త పింఛన్ల పంపిణీని దసరా నుంచే ప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 6,00,917 దరఖాస్తులను పరిశీలించేందుకు సమయం పట్టడంతో ప్రక్రియ ఆలస్యమైంది. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులు స్వీకరించారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాలు, వార్డు కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ద్వారా దరఖాస్తులు తీసుకున్నారు. పట్టణాల్లో తాత్కాలికంగా నివసిస్తున్న గ్రామీణ ప్రాంతాల అర్హుల కోసం సేవా కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులకు అవకాశం కల్పించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అర్హుల ఎంపిక ప్రక్రియ చేపట్టారు.

ఆరు వర్గాలకు పింఛన్ల మంజూరు

ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు బాధితులు తదితర అర్హులైన వర్గాలకు కొత్త పింఛన్లు అందించనున్నారు. ఎంపికలో ఎలాంటి అనర్హులకు అవకాశం లేకుండా భూముల వివరాలు, వాహనాల నమోదు, ఉద్యోగుల సమాచారం, పెద్ద వ్యాపార సంస్థలకు సంబంధించిన పన్నుల వివరాలను సమగ్ర సమాచారంతో సరిపోల్చారు. అనంతరం మండల, మున్సిపల్ స్థాయిలో క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. కల్లుగీత కార్మికుల దరఖాస్తులను ఎక్సైజ్ శాఖ, చేనేత కార్మికుల దరఖాస్తులను చేనేత జౌళి శాఖ పరిశీలించాయి. జిల్లా స్థాయి పర్యవేక్షణ అధికారులతో యాదృచ్ఛిక తనిఖీలు కూడా చేపట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేసింది.

ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు

- నష్టాలకు చెక్.. రైతులకు ధరల భరోసా!



. ఈ కేంద్రాల్లో ధాన్యం తూకం వేసేందుకు, తేమ శాతం పరీక్షించేందుకు ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేస్తారు. మట్టి, చెత్త వంటి వ్యర్థాలను యంత్రాలతో తొలగించి, తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని ప్రత్యేక యంత్రాలతో ఆరబెడతారు. అనంతరం భారీ ఉక్కు గిడ్డంగుల్లో నిల్వ చేస్తారు. గోనె సంచుల అవసరం తగ్గించడంతో పాటు ధాన్యం నాణ్యతను కాపాడటం ఈ వ్యవస్థ ప్రత్యేకత.

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు

సైలోల నిర్మాణానికి ప్రభుత్వం రెండు విధానాలను పరిశీలిస్తోంది. మొదటి విధానంలో తెలంగాణ పౌర సరఫరాల సంస్థ ఆర్థిక సంస్థల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని నేరుగా నిల్వ కేంద్రాలను నిర్మిస్తుంది. రెండో విధానంలో రాష్ట్రవ్యాప్తంగా తొలిదశలో గుర్తించే సుమారు 20 ప్రాంతాల్లో ప్రైవేటు పెట్టుబడులతో సైలోలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు ప్రోత్సాహకంగా నిర్ణీత కాలం పాటు అద్దె చెల్లింపులకు పౌర సరఫరాల సంస్థ హామీ ఇచ్చే ప్రతిపాదన ఉంది. నిర్మాణ వ్యయం, నిర్వహణ ఖర్చులు, నిధుల సమీకరణపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్థిక, సాంకేతిక నిపుణుల సలహాలతో అనువైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలను త్వరగా ఖరారు చేయాలని సూచించారు.

తేమ తగ్గితే.. ధర పెరిగే అవకాశం

ప్రస్తుతం కొత్తగా కోసిన వరి ధాన్యంలో సుమారు 25 శాతం తేమ ఉంటోంది. సరైన ఆరబెట్టే సదుపాయాలు లేక రైతులు కొన్నిసార్లు కోత పూర్తయిన 24 గంటల్లోనే అందుబాటులో ఉన్న ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని మంత్రి తెలిపారు. సైలోల ద్వారా ధాన్యాన్ని ఆరబెట్టి సుమారు 12 శాతానికి తేమ తగ్గిస్తే మంచి ధర పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఉదాహరణకు, ప్రీమియం రకాల ధాన్యం తేమతో ఉన్నప్పుడు క్వింటాలుకు రూ.3,500-4,500 పలికితే, శాస్త్రీయంగా ఆరబెట్టిన తర్వాత రూ.5,000-5,500 వరకు ధర లభించే అవకాశం ఉందన్నారు. జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ వంటి తెలంగాణ రకాలకు దేశీయ, విదేశీ మార్కెట్లలో మంచి ఆదరణ ఉందని పేర్కొన్నారు.

రైతులకు మార్కెట్‌పై నిర్ణయాధికారం

కొత్త నిల్వ కేంద్రాల వల్ల రైతులు పంట కోసిన వెంటనే తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకుని మార్కెట్‌లో ధర అనుకూలించినప్పుడు విక్రయించుకునే అవకాశం కలుగుతుంది. ఖరీఫ్, రబీ రెండు పంటకాలాల్లోనూ ఈ సదుపాయాలు ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ధాన్యం నాణ్యత, నిల్వ సామర్థ్యం, రైతుల ఆదాయం పెంపు ద్వారా వ్యవసాయ రంగానికి బలం చేకూరుతుందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడుతుందని వివరించారు. మూడు లక్షల కోట్ల దాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న తెలంగాణ లక్ష్యానికి ఈ విధానం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొన్నారు.



పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు

- లబ్ధిదారులతో పండుగ వేడుకలు
- ఇందిరమ్మ కుటుంబాలతో సంబరాలు!

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని వెల్లడించారు. విడతలవారీగా నిధులు విడుదల చేస్తూ పేదలపై ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఏడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై శనివారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల నెరవేరలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

లబ్ధిదారులతో దీపావళి వేడుకలు

పేదల ఇళ్లలో పండుగ వెలుగులు నింపాలనే ఉద్దేశంతో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొంగులేటి తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోర్లగూడెం, కూసుమంచి మండలం పాలేరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారితో పండుగ సంతోషాలను పంచుకోనున్నారు. పేదలకు ఇల్లు కల్పించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై భరోసా నింపడమే ఈ కార్యక్రమం వెనుక ఉన్న అసలు ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు.

డిండి ప్రాజెక్టుపై కవిత ప్రశ్నలు

ఏదులనుంచి డిండికి నీటిని తీసుకురావడం సాధ్యం కాదని, కృష్ణా జలాలపై ఆధారపడటం కంటే గోదావరి నీటిని నల్లగొండకు మళ్లిస్తేనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనుల కారణంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం దెబ్బతిన్నదని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌కే నీటిని అందించడానికి ఎక్కువ సమయం పడుతుంటే నల్లగొండకు ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కృష్ణా, గోదావరి నదుల అనుసంధానమే మార్గమని పేర్కొన్నారు.

బస్వాపూర్‌ను పక్కనపెట్టి గంధమల్లకు ఎందుకు?

80 శాతం పూర్తయిన బస్వాపూర్ ప్రాజెక్టును పక్కనపెట్టి సమీపంలోని గంధమల్ల ప్రాజెక్టుకు కొత్తగా శంకుస్థాపన చేయడం వెనుక కారణాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించాలని కవిత డిమాండ్ చేశారు. బస్వాపూర్ నుంచి ఉల్వర, శివన్నగూడెం ప్రాంతాలకు నేరుగా గోదావరి నీటిని అందించే అవకాశం ఉందని వివరించారు. తాము ప్రతిపాదించిన ప్రణాళిక ఎంత ఉపయోగకరమో జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంజినీర్లతో పరిశీలించాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం కూడా సొరంగం విషయంలో నిర్లక్ష్యం చేసిందని అంగీకరిస్తూ క్షమాపణలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తొందరపాటు చర్యల వల్ల సొరంగంలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు.



రైతుల సమస్యలు.. రహదారులపై నిలదీత

గోదావరి, కావేరి నదుల అనుసంధానం తుపాకులగూడెం వద్దే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని కవిత కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేసుగుర్రంలా పనిచేస్తుందని చెప్పుకున్నా, ఇప్పుడు కీలు గుర్రంలా మారిందని విమర్శించారు. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని కోరారు. రైతులను పంటలు వేయవద్దని చెబుతున్న ప్రభుత్వం వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం కల్పిస్తుందో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. చందంపేట మండలం పోలేపల్లి గ్రామ పరిసరాల్లో వరి విత్తనాలు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్ వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అధ్వానంగా మారిన రహదారులను కూడా ప్రస్తావించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. సాగునీరు, తాగునీరు, విత్తనాలు, రహదారుల సమస్యలకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని కవిత డిమాండ్ చేశారు.

ఎత్తిపోతల టెండర్లలో అక్రమాలు

- మంత్రిపై కేటీఆర్ ఆరోపణలు

టెండర్లలో నిజమైన పోటీ లేకుండా ఒకే సంస్థకు పనులు దక్కేలా పరిస్థితులు కల్పించారన్నది ఆయన ప్రధాన ఆరోపణ. దీనివల్ల ప్రభుత్వ పనుల్లో పారదర్శకతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.


ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం!

ఈ పథకం పనులు ప్రారంభం కాకముందే అంచనా వ్యయం భారీగా పెంచడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలుత రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయాన్ని ఏకంగా రూ.6,825 కోట్లకు పెంచారని ఆరోపించారు. అంటే దాదాపు ఐదు రెట్లు అధికంగా అంచనాలు రూపొందించారని విమర్శించారు. ఇంత భారీగా వ్యయం పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టెండర్ల ప్రక్రియలో ఇతర సంస్థల పాత్ర, అర్హతలు, పోటీ వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

సాగునీటి పేరుతో దోపిడీనా?

తెలంగాణలో రైతులు కరువు కష్టాలతో ఇబ్బందులు పడుతుంటే, కాంగ్రెస్ మంత్రులు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. మంత్రి పొంగులేటి సంస్థకు అనుచిత ప్రయోజనం కల్పిస్తున్నారంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారాన్ని రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లేలా సామాజిక మాధ్యమంలో సందేశం పెట్టారు. సాధారణ అవినీతి పదాలు సరిపోవడం లేదని, ఈ స్థాయి అక్రమాలకు కొత్త పదం అవసరమంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఈ ఆరోపణలకు సమాధానం చెప్పడంతో పాటు టెండర్ల వివరాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది.





దీపావళి శుభాకాంక్షలు

- నారా చంద్రబాబు నాయుడు, ఏపీ సీఎం

ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు నింపాలి. ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి. కుటుంబ సభ్యులందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలి. మనం వెలిగించే ప్రతి దీపం మన ఇంటికే కాకుండా సమాజానికి కూడా వెలుగునివ్వాలి. తోటి వారి జీవితాల్లో సంతోషాన్ని పంచుకోవడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం పండుగ మనకు ఇచ్చే గొప్ప సందేశం. పరస్పర సహకారం, ఐకమత్యంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. ప్రజలందరి జీవితాలు విజయాలు, సంతోషాలతో ప్రకాశించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.



అందరికీ దీపావళి శుభాకాంక్షలు

- వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సీఎం

తెలుగు ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. దీపావళి అంటేనే ఉజ్వల కాంతి. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించి, విజయాలకు బాటలు పడాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి. సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు అందరి సొంతం కావాలి. ప్రజల జీవితాలు ఆనంద కాంతులతో శోభాయమానంగా వెలుగొందాలి. ప్రతి ఇంటా సంతోషం నిండాలి. ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



సిరి సంపదలు కలగాలి

- ఎ. రేవంత్ రెడ్డి, సీఎం, తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటాం. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రతి ఒక్కరి జీవితాల్లోని చీకట్లను తొలగించి, కొత్త వెలుగులు నింపేందుకు కృషి చేస్తోంది. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలి. పండుగను ఆనందంగా జరుపుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలి.



ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

- కేసీఆర్, మాజీ సీఎం

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని జ్ఞాన కాంతులను ఆహ్వానించాలనే గొప్ప సందేశాన్ని దీపావళి పండుగ మనకు అందిస్తుంది. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలి. ప్రజల కష్టాలు తొలగి, సర్వసంపదలు చేకూరాలి. తెలంగాణ రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించాలి. లక్ష్మీదేవి అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి ఆనందంగా పండుగ జరుపుకోవాలి. బాణాసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలి. ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షిస్తూ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అయోధ్యలో దీపాల మహోత్సవం

- 30 లక్షల దీపాలతో ఆధ్యాత్మిక వైభవం!
- ప్రపంచాన్ని ఆకట్టుకున్న దీపోత్సవం
- సరయూ తీరాన వెలుగుల ఉత్సవం



ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య మరోసారి ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచింది. దీపావళి పర్వదినానికి ముందుగా శనివారం నిర్వహించిన 10వ దీపోత్సవం కనుల పండువగా సాగింది. సరయూ నది తీరంలోని 56 ఘాట్‌లను ఏకంగా 30 లక్షలకు పైగా మట్టి దీపాలతో అలంకరించేందుకు ఏర్పాట్లు చేశారు. వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలిరావడంతో అయోధ్యలో పండుగ వాతావరణం నెలకొంది. దీపాల వెలుగులతో నిండిన ఘాట్‌లు భక్తి, సంప్రదాయం, భారతీయ సంస్కృతికి అద్దం పట్టాయి. ప్రత్యేక లేజర్, లైట్ అండ్ సౌండ్ ప్రదర్శనలు వేడుకలకు మరింత ఆకర్షణగా నిలిచాయి. రామాయణంలోని కీలక ఘట్టాలను కళాకారులు వేదికపై ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ప్రముఖుల సమక్షంలో వైభవం

ఐదు రోజుల పాటు జరిగే దీపావళి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. సాధువులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. అయోధ్య కేవలం స్మార్ట్ సిటీ లేదా సోలార్ సిటీ మాత్రమే కాదని, అదొక ఆధ్యాత్మిక నగరమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో రామమందిర నిర్మాణం హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. మరోవైపు రామ్ కథా పార్క్‌లో జరిగిన సభలో యోగి ఆదిత్యనాథ్ అయోధ్యలో వచ్చిన మార్పులను వివరించారు. గతంలో ఎన్నో దశాబ్దాల పాటు సాగిన రామజన్మభూమి ఉద్యమం, కరసేవకులు, సాధువుల త్యాగాలను గుర్తుచేశారు.

పోరాట చరిత్ర నుంచి అభివృద్ధి వైపు

గతంలో అయోధ్యలో విమానాశ్రయం నిర్మాణం కూడా సాధ్యం కాలేదని, ఇప్పుడు మహర్షి వాల్మీకి పేరుతో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిందని యోగి పేర్కొన్నారు. రామ భక్తులు, సాధువులపై గతంలో జరిగిన దాడులు, అవమానాలకు బాధ్యులైన రాజకీయ నేతలు అయోధ్యకు వస్తే ముందుగా క్షమాపణ చెప్పాలని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, నవంబర్ 6న ధనత్రయోదశితో ఐదు రోజుల దీపావళి వేడుకలు ప్రారంభమయ్యాయి. నవంబర్ 7న చిన్న దీపావళి, నవంబర్ 8న ప్రధాన దీపావళి, లక్ష్మీపూజ, 9న గోవర్ధన పూజ, 10న భాయ్ దూజ్ నిర్వహించనున్నారు. మొత్తంగా అయోధ్య దీపోత్సవం భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అద్భుత వేడుకగా నిలిచింది.



అయోధ్యకు రండి

- కానీ ముందుగా క్షమాపణ చెప్పండి!
- రామభక్తులకు క్షమాపణ తర్వాతే దర్శనం
- అఖిలేశ్ ఆలయ పర్యటనపై యోగి విమర్శలు

అయోధ్య రామమందిర దర్శనానికి సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ రాజకీయాలు వేడెక్కాయి. డిసెంబర్ 12న అఖిలేశ్ యాదవ్ తన భార్య, ఎంపీ డింపుల్ యాదవ్‌తో కలిసి అయోధ్య రామమందిరం, హనుమాన్‌గఢీ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఎస్పీ నేత పవన్ పాండే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయోధ్యకు రావడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే ముందుగా రామభక్తులకు క్షమాపణ చెప్పాలని సూచించారు. గతంలో అయోధ్యలో రామభక్తుల రక్తం చిందించినవారు ఇప్పుడు అదే అయోధ్యను గుర్తుచేసుకుంటున్నారని పరోక్షంగా అఖిలేశ్‌ను ఉద్దేశించి విమర్శించారు. అధికార గర్వాన్ని భగవంతుడు ఎంతోకాలం సహించడని వ్యాఖ్యానించారు.

1990 కాల్పుల ఘటనను గుర్తుచేసిన సీఎం

యోగి వ్యాఖ్యల వెనుక 1990 నాటి రామజన్మభూమి ఉద్యమం ప్రధాన అంశంగా ఉంది. అప్పట్లో అయోధ్యలోని బాబ్రీ మసీదు ప్రాంతానికి చేరుకునేందుకు ప్రయత్నించిన కరసేవకులపై పోలీసులు కాల్పులు జరిపారు. అఖిలేశ్ తండ్రి ములాయం సింగ్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. అప్పటి కేంద్ర ప్రభుత్వం మరణాల సంఖ్య 15గా ప్రకటించగా, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ తదితర హిందుత్వ సంస్థలు 50 మందికి పైగా మరణించారని పేర్కొన్నాయి. ఈ చారిత్రక ఘటనను ప్రస్తావిస్తూ రామభక్తులపై మళ్లీ కాల్పులు జరిపే సాహసం ఎవరూ చేయలేరని యోగి అన్నారు. మరోవైపు బీజేపీ నేతలు కూడా అఖిలేశ్ పర్యటనపై విమర్శలు గుప్పించారు. సనాతన ధర్మాన్ని అవమానించడం మానుకోవాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అయోధ్య అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు.

విరాళాల వ్యవహారంతో అఖిలేశ్ ఎదురుదాడి

యోగి వ్యాఖ్యలకు అఖిలేశ్ యాదవ్ కూడా అదే రోజు ఘాటుగా బదులిచ్చారు. రామమందిర విరాళాల చోరీ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ అయోధ్య ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. విరాళాల చోరీలో అసలు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై విచారణ నివేదికలో సీసీటీవీ కెమెరాల్లో 105 చోరీ ఘటనలు నమోదైనట్లు గతంలో వార్తలు వచ్చాయి. కాగా, అక్టోబర్ 8న అయోధ్యలో భాగవత కార్యక్రమానికి హాజరైన అఖిలేశ్ రామమందిరానికి వెళ్లలేదు. అక్టోబర్ 10న యోగిని అయోధ్య నుంచి పోటీ చేయాలని సవాల్ చేసిన ఆయన, ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంపై దృష్టి పెడతానని ప్రకటించారు. డిసెంబర్ 12 ఆలయ పర్యటనతో అయోధ్య రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేవనుంది.

నకిలీ ఐఫోన్ల దందా

- హైదరాబాద్‌లో యువకుడి అరెస్ట్!
- అసలు ఫోన్లంటూ నకిలీ విక్రయాలు



హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థ ఆపిల్ ఉత్పత్తుల పేరుతో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్న యువకుడిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. అసలైన ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, చెవిలో పెట్టుకునే వినికిడి పరికరాలుగా నమ్మించి నకిలీ వస్తువులను అంటగడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అరెస్టయిన వ్యక్తిని 26 ఏళ్ల అల్తమాష్‌గా గుర్తించారు. ఇతడు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లా మురాద్‌నగర్‌కు చెందినవాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మలక్‌పేట సైదాబాద్‌నగర్‌లో నివసిస్తున్నాడు. నకిలీ, మార్పులు చేసిన ఫోన్లను అసలైన ఉత్పత్తులుగా చూపిస్తూ విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

13 నకిలీ వస్తువులు స్వాధీనం

నిందితుడి వద్ద నుంచి పోలీసులు రెండు ఐఫోన్లు, నాలుగు నకిలీ ఆపిల్ వాచీలు, స్మార్ట్‌వాచీలు, ఏడు నకిలీ ఇయర్‌బడ్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఐఫోన్ నకిలీదిగా గుర్తించారు. ఆపిల్ సంస్థకు చెందిన అసలైన వస్తువులని నమ్మించి కొనుగోలుదారులను మోసం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో ఘజియాబాద్‌కు చెందిన మరో వ్యక్తి ఆవైస్ ఖాన్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉండటంతో ఆచూకీ కోసం ప్రత్యేకంగా గాలిస్తున్నారు.

కోర్టుకు తరలించిన పోలీసులు

అల్తమాష్‌ను అరెస్టు చేసిన పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం అతడికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ కేసును రాయదుర్గం పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రామిరెడ్డి, క్రైమ్ సిబ్బంది ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు చేశారు. మరో నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రముఖ సంస్థల పేరుతో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులు విక్రయించే మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన హెచ్చరిస్తోంది.



పరిషత్ ఎన్నికల్లో కూటమి హవా

- జడ్పీటీసీ, ఎంపీటీసీల్లో భారీ ఆధిక్యత
- జడ్పీటీసీల్లో కూటమికి 495 స్థానాలు

ఆంధ్రప్రదేశ్ పరిషత్ ఎన్నికల ఫలితాల్లో కూటమి, వైసీపీ మధ్య స్పష్టమైన ఆధిక్యత కనిపించింది. 659 జడ్పీటీసీ స్థానాల్లో 583 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో కూటమి 495 స్థానాలను గెలుచుకోగా, మరో 23 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. వైసీపీ 54 స్థానాల్లో విజయం సాధించి, 7 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇతరులు 4 స్థానాలను దక్కించుకున్నారు. ఇంకా కొన్ని స్థానాల ఫలితాలు వెల్లడికావాల్సి ఉంది. ఈ గణాంకాలు జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి సాధించిన స్థానాల సంఖ్యను స్పష్టం చేస్తున్నాయి.

ఎంపీటీసీల్లోనూ కూటమి ఆధిక్యత

ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే తరహా ఫలితాలు నమోదయ్యాయి. మొత్తం 9,829 స్థానాలకు గాను 9,124 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో కూటమి 7,242 స్థానాలను గెలుచుకుంది. వైసీపీ 1,608 స్థానాలను దక్కించుకోగా, ఇతరులు 274 స్థానాల్లో విజయం సాధించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలను కలిపి చూస్తే పరిషత్ ఎన్నికల్లో కూటమి అత్యధిక స్థానాలను సాధించింది. మిగిలిన స్థానాల ఫలితాలు వెలువడిన తర్వాత మొత్తం గెలుపు లెక్కల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది.

వెయ్యి రూపాయల కానుకతో వల

- దీపావళి కానుక పేరుతో సైబర్ వల
- వాట్సాప్‌లో నకిలీ సందేశాలు
- ప్రజలకు సజ్జనార్ హెచ్చరిక

దీపావళి పండుగను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు తెరతీశారు. డిజిటల్ చెల్లింపుల సంస్థ పేరుతో రూ.1,000 నగదు కానుక ఇస్తున్నామంటూ వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో నకిలీ సందేశాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ శనివారం ప్రజలను అప్రమత్తం చేశారు. పండుగ కానుక పేరుతో వచ్చే గుర్తుతెలియని సందేశాలను నమ్మవద్దని, వాటిలో ఉండే అనుమానాస్పద లింకులను తెరవవద్దని సూచించారు. కొంతమంది తమకు ఇప్పటికే నగదు అందిందంటూ సందేశాలతో పాటు ప్రచారం చేయడం కూడా మోసంలో భాగమేనని హెచ్చరించారు. ప్రజల్లో నమ్మకం కలిగించి మరింత మందిని ఈ ఉచ్చులోకి లాగడమే సైబర్ నేరగాళ్ల అసలు వ్యూహమని వివరించారు.

ఒక్క లింక్‌తో బ్యాంకు ఖాతాకు ప్రమాదం

నకిలీ లింకులను తెరిస్తే వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర రహస్య సమాచారం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. ఫలితంగా ఖాతాల్లోని డబ్బు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల అనుమానాస్పద సందేశాల్లోని లింకులను తెరవకూడదని, వాటిని స్నేహితులు, బంధువులకు పంపకూడదని సూచించారు. ముఖ్యంగా యూపీఐ రహస్య సంఖ్య, ఒకసారి వినియోగించే ధ్రువీకరణ సంకేతం (ఓటీపీ), బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని స్పష్టం చేశారు.

మోసపోతే వెంటనే ఫిర్యాదు చేయండి

ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని హైదరాబాద్ పోలీసులు సూచించారు. బాధితులు జాతీయ సైబర్ నేరాల సహాయ నంబర్ 1930కు ఫోన్ చేయాలి. అలాగే అధికారిక వెబ్‌సైట్ cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. డబ్బు పోయిన తర్వాత ఆలస్యం చేయకుండా ఫిర్యాదు చేయడం వల్ల నగదు లావాదేవీలను నిలిపివేసే అవకాశం పెరుగుతుంది. పండుగ కానుకలు, ఉచిత నగదు, ప్రత్యేక బహుమతుల పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ సూచించారు. ఆశతో తెలియని లింకును తెరిస్తే ఆర్థిక నష్టం తప్పదని, అప్రమత్తతే సైబర్ మోసాలకు అసలైన రక్షణ అని పోలీసులు స్పష్టం చేశారు.

మోదీతో బహిరంగ చర్చకు రాహుల్ సవాల్!

- మోదీని ఒప్పించాలంటూ అమిత్‌షాకు విజ్ఞప్తి

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రధాని నరేంద్ర మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి సవాల్ విసిరారు. ఈ చర్చకు మోదీని ఒప్పించాలని, ఆయనను గందరగోళానికి గురిచేయవద్దని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సూచించారు. ఏ వేదికపైనైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. 'డరో మత్' అంటూ ధైర్యంగా ముందుకు రావాలని వ్యాఖ్యానించారు. గత ఏడాది డిసెంబర్‌లో ఎస్ఐఆర్‌పై పార్లమెంటులో చర్చ సాధ్యం కాదని అమిత్‌షా చెప్పిన మాటలను, నవంబర్ 5న ప్రత్యేక పార్లమెంటు సమావేశానికి ప్రభుత్వం సిద్ధమని చేసిన ప్రకటనను పోలుస్తూ రాహుల్ వీడియోను విడుదల చేశారు. దీనిపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ స్పందిస్తూ, ప్రధాని చర్చకు టెలీప్రాంప్టర్ కూడా ఉపయోగించుకోవచ్చంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

ఓట్ల తొలగింపుపై ప్రధాని సమాధానం చెప్పాలి

ఎస్ఐఆర్‌పై చర్చకు మోదీ ముందుకు రావాలని రాహుల్ గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు. నవంబర్ 4న అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికగా చర్చకు రావాలని కోరుతూ, ఐదు నిమిషాల్లోనే మోదీపై తన ఆరోపణలను నిరూపిస్తానని వ్యాఖ్యానించారు. మరోవైపు, ప్రతిపక్షాలు దేశ వ్యతిరేకులన్న ప్రధాని వ్యాఖ్యలపైనా బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. విదేశీ సంబంధాలపై తనపై ఆరోపణలు చేసిన మోదీ ఎందుకు పరువు నష్టం దావా వేయలేదని ప్రశ్నించారు. రాహుల్ సవాలుపై బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. చర్చకు పార్లమెంటే వేదికగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానిస్తూ, ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

పులివెందులలో బీటెక్ రవి వ్యూహం

- వేంపల్లిలో ఎందుకు మిస్‌ఫైర్?
- ఒకే నియోజకవర్గం, భిన్నంగా ఫలితాలు!

చంద్రబాబు రాజకీయ నిర్ణయాలు ఎప్పుడూ తక్షణ ప్రయోజనాలకే పరిమితం కావు. పార్టీ భవిష్యత్తు, ఎన్నికల వ్యూహం, సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను బేరీజు వేసుకున్న తర్వాతే ఆయన నిర్ణయాలు తీసుకుంటారు. అందుకే ఈసారి మంత్రివర్గంలో సమూల మార్పుల కంటే పరిమిత ప్రక్షాళనకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రితో కలిపి 25 మందికి అవకాశం ఉన్న మంత్రివర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీకి ప్రాతినిధ్యం ఉంది. ఈ సమతుల్యతను మార్చడం అంత సులభం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేశ్ బాధ్యతలు యథావిధిగా కొనసాగనుండగా.. వ్యవసాయ మంత్రి అచ్చన్నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వంటి నాయకులకూ రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. జనసేన నుంచి పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న నాదెండ్ల మనోహర్ కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు. హోంమంత్రి వంగలపూడి అనితకు మహిళా ప్రాతినిధ్యంతో పాటు సామాజిక సమీకరణాలు అనుకూలంగా ఉండవచ్చన్న అభిప్రాయం ఉంది. కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి వంటి నాయకుల విషయంలోనూ కొనసాగింపు లేదా శాఖల మార్పు ద్వారా సర్దుబాటు చేసే అవకాశాలపై చర్చ సాగుతోంది. అయితే మంత్రివర్గంలో ఒకరిని తప్పిస్తే మరొకరికి అవకాశం కల్పించాల్సి ఉంటుంది. ఒక ప్రాంతానికి ప్రాధాన్యం పెంచితే మరో ప్రాంతంలో అసంతృప్తి ఏర్పడవచ్చు. ఒక సామాజిక వర్గానికి కొత్త అవకాశం ఇస్తే మరొక వర్గం తమకు అన్యాయం జరిగిందని భావించవచ్చు. జనసేన, బీజేపీ వాటాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అందువల్ల ఇది కేవలం మంత్రుల పనితీరుపై జరిగే సమీక్ష కాదు. 2029 ఎన్నికలకు ముందు కూటమి రాజకీయ నిర్మాణాన్ని బలోపేతం చేసే వ్యూహాత్మక కసరత్తుగా మారే అవకాశం ఉంది.

• రాయలసీమ మంత్రులకు అసలు పరీక్ష.. బీసీ జనార్దన్, సవితకు సవాళ్లు!

మంత్రివర్గ ప్రక్షాళన చర్చల్లో రాయలసీమకు చెందిన కొందరు నాయకుల పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్. సవిత విషయంలో రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. నంద్యాల జిల్లా రాజకీయాల్లో అంతర్గత విభేదాలు, బనగానపల్లె నియోజకవర్గంలో వర్గపోరు, స్థానిక నాయకుల మధ్య సమన్వయ లోపం బీసీ జనార్దన్ రెడ్డికి ప్రతికూలంగా మారుతున్నాయన్న ప్రచారం ఉంది. రోడ్లు, భవనాల శాఖలో అభివృద్ధి పనుల పురోగతి, కాంట్రాక్టుల వ్యవహారాలు, ప్రజలకు కనిపించే ఫలితాలపై కూడా కొన్ని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చలే తప్ప నిర్ధారిత ఆరోపణలుగా పరిగణించలేం. మరోవైపు పెనుకొండకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్. సవితకు కూడా స్థానిక రాజకీయాలు సవాలుగా మారుతున్నాయి. సొంత పార్టీలోని కొన్ని వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలు, కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కడం లేదన్న అసంతృప్తి ఆమెకు ఇబ్బందికరంగా మారినట్లు ప్రచారం జరుగుతోంది. చేనేత శాఖలో ఆమె సాధించిన ఫలితాల కంటే నియోజకవర్గంలో పార్టీ సమన్వయంపైనే ఎక్కువ చర్చ జరుగుతోంది. అయితే మహిళా మంత్రిగా ఆమెకు ఉన్న ప్రాధాన్యం, సామాజిక సమీకరణాలు పదవిని కాపాడే అవకాశాలుగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరినీ కొనసాగిస్తారా? శాఖలు మారుస్తారా? లేక కొత్తవారికి అవకాశం కల్పిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ విషయంలోనూ కర్నూలు జిల్లా రాజకీయాలు కీలకంగా మారాయి. పరిశ్రమల ద్వారా కర్నూలు ప్రాంతానికి ఆశించిన స్థాయిలో పెట్టుబడులు రావడం లేదన్న అసంతృప్తి వినిపిస్తోంది. కర్నూలు కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి విజయం సాధించినప్పటికీ అంతర్గత విభేదాలు పూర్తిగా సమసిపోలేదన్న చర్చ ఉంది. మంత్రి పదవి కేవలం శాఖ నిర్వహణకే పరిమితం కాదు. జిల్లాలో కూటమి నాయకులందరినీ కలుపుకొని వెళ్లే బాధ్యత కూడా మంత్రిపైనే ఉంటుంది. ఈ విషయంలో అధిష్ఠానం చేసే అంచనాలు కీలకం కానున్నాయి.

• మండిపల్లికి ఎన్నికల విజయాలు రక్షణ కవచమా.. జిల్లా కేంద్రం వివాదం ప్రతికూలమా?

రాయలసీమ మంత్రుల భవిష్యత్తుపై జరుగుతున్న చర్చలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యవహారం ప్రత్యేకంగా నిలుస్తోంది. రాయచోటి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనకు స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు రాజకీయంగా బలాన్ని ఇచ్చాయి. రాయచోటి మున్సిపాలిటీలో 44కు 44 వార్డులు ఏకగ్రీవం కావడం, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రామాపురం ప్రాంతాల్లో మూడు జడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడం ఆయనకు అనుకూలమైన అంశాలుగా ప్రచారంలో ఉన్నాయి. ఒక మంత్రి తన నియోజకవర్గంలో పార్టీని ఎంత బలంగా నిలబెట్టగలిగాడో అంచనా వేయడానికి ఈ ఫలితాలు కొంతవరకు ఉపయోగపడతాయి. ఈ కోణంలో చూస్తే మండిపల్లిని డేంజర్ జోన్‌లో చేర్చడం అంత సులభం కాదు. అయితే ఆయనకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిన అంశం స్థానిక ఎన్నికలు కాదు. అన్నమయ్య జిల్లా కేంద్రం వివాదం. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలన్న స్థానిక ప్రజల ఆకాంక్షకు, మదనపల్లిని జిల్లా కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి మధ్య ఆయన చిక్కుకున్న పరిస్థితి ఏర్పడింది. జిల్లా కేంద్రం తరలింపుపై అసంతృప్తి వ్యక్తం చేశారన్న వార్తలు, ముఖ్యమంత్రి ఎదుట భావోద్వేగానికి గురయ్యారన్న ప్రచారం రాజకీయంగా ప్రాధాన్యం పొందాయి. గతంలో జిల్లా కేంద్రం మార్పును వ్యతిరేకిస్తూ రాజీనామా చేస్తానని ప్రకటించిన ఆయన, ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ప్రతిపక్షాల విమర్శలను ఎదుర్కొంటున్నారు. అయితే రాయచోటి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్న ప్రచారం కూడా ఉంది. రాయచోటి చరిత్రలో తొలి మంత్రిగా మండిపల్లికి ఉన్న గుర్తింపు, స్థానిక ఎన్నికల్లో సాధించిన విజయాలు ఆయనకు రక్షణగా నిలవవచ్చు. ఒకవైపు జిల్లా కేంద్రం వివాదం, మరోవైపు ఎన్నికల ఫలితాలు ఆయన రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. ఆయనను కొనసాగిస్తే రాయచోటిలో పార్టీకి భరోసా కల్పించవచ్చు. పక్కనపెడితే స్థానికంగా కొత్త అసంతృప్తి ఏర్పడే అవకాశముంది. ఈ నేపథ్యంలో మండిపల్లి విషయంలో చంద్రబాబు తీసుకునే నిర్ణయం వ్యక్తిగత మంత్రి పదవిని మించి రాయలసీమ రాజకీయాలకు ఒక సంకేతంగా మారనుంది. ఇదే ప్రాంతానికి చెందిన ఎన్.ఎం.డి. ఫరూక్, పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి వంటి నాయకుల ప్రాతినిధ్యాన్ని కూడా ప్రాంతీయ సమతుల్యతలో భాగంగా పరిశీలించాల్సి ఉంటుంది.

• కొత్త ముఖాలకు అవకాశం.. సామాజిక సమీకరణాలపై చంద్రబాబు కసరత్తు!

కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మంత్రుల పనితీరుపైనా అధిష్ఠానం దృష్టి సారించిందన్న ప్రచారం ఉంది. బీజేపీ కోటాలో ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న సత్యకుమార్ యాదవ్ విషయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, మందుల కొరత, ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపులు వంటి అంశాలు చర్చకు వస్తున్నాయి. అయితే బీజేపీకి కల్పించిన ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఆయనను నేరుగా తప్పించడం కంటే శాఖ మార్పు వంటి ప్రత్యామ్నాయాలపై ఆలోచించే అవకాశం ఉంది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విషయంలో భూ సమస్యలు, రీ సర్వే, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఫిర్యాదులు ప్రాధాన్యం పొందుతున్నాయి. సీనియర్ నాయకుడిగా ఆయనకు రాజకీయ బలం ఉన్నప్పటికీ శాఖ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించాల్సిన అవసరం ఉంది. డోలా బాల వీరాంజనేయస్వామి విషయంలో ప్రకాశం జిల్లా రాజకీయాలు, కూటమి నాయకుల మధ్య సమన్వయం ప్రధాన అంశాలుగా మారాయి. గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ వంటి నాయకుల విషయంలోనూ శాఖల పనితీరు, స్థానిక అసంతృప్తి, జిల్లా రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు కృష్ణా, గుంటూరు, చిత్తూరు, కడప జిల్లాల నుంచి కొత్త ముఖాలకు అవకాశం కల్పించాలన్న ఆలోచన కూడా చర్చలో ఉంది. తమ నియోజకవర్గాల్లో కూటమికి మంచి ఫలితాలు తీసుకొచ్చిన నలుగురైదుగురు ఎమ్మెల్యేల పేర్లు పరిశీలనలో ఉన్నాయన్న ప్రచారం వినిపిస్తోంది. మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం కూడా కీలకం కానుంది. ముఖ్యంగా మహిళా ప్రాతినిధ్యం పెంచడం ద్వారా రాజకీయ సమతుల్యత సాధించవచ్చన్న ఆలోచన ఉండవచ్చు. జనసేన నుంచి కందుల దుర్గేష్ వంటి నాయకుల ప్రాధాన్యంపైనా చర్చ జరుగుతోంది. బీజేపీ కూడా తనకు అదనపు ప్రాతినిధ్యం కల్పించాలని కోరే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఒక మంత్రి బెర్తును భర్తీ చేయడం ద్వారా కొత్తవారికి అవకాశం కల్పించవచ్చన్న అంచనాలు ఉన్నాయి. మొత్తంగా రెండు నుంచి నాలుగు కొత్త ముఖాలు రావచ్చని, ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలకవచ్చని, మరికొందరికి శాఖలు మార్చవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.

నామినేటెడ్ పదవుల భర్తీ నుంచి 2029 వ్యూహం వరకు.. అసలు లక్ష్యం అదే!

మంత్రివర్గ మార్పులతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీ కూడా చంద్రబాబు ముందున్న ప్రధాన బాధ్యత. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ కోసం పనిచేసిన అనేకమంది నాయకులు తమకు గుర్తింపు రావాలని ఎదురుచూస్తున్నారు. ఎన్నికల్లో సహకరించినవారు, ఓటమి వచ్చినా పార్టీని విడిచిపెట్టని నాయకులు, కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పలు కార్పొరేషన్లు, మార్కెట్ యార్డులు, ఇతర నామినేటెడ్ సంస్థల్లో పదవీకాలం పొడిగింపులు జరిగాయి. ఇప్పుడు వాటిని భర్తీ చేయాల్సిన సమయం వచ్చిందన్న అభిప్రాయం ఉంది. అయితే ఈ పంపిణీ కూడా కూటమికి పరీక్షగానే మారనుంది. టీడీపీ నాయకులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తే జనసేన, బీజేపీ శ్రేణుల్లో అసంతృప్తి పెరుగుతుంది. మిత్రపక్షాలకు అధిక ప్రాధాన్యం ఇస్తే టీడీపీలోని ఆశావహులు అసహనానికి గురవుతారు. అందువల్ల నామినేటెడ్ పదవుల పంపిణీ, మంత్రివర్గ కూర్పును ఒకే రాజకీయ వ్యూహంలో భాగంగా చూడాల్సి ఉంటుంది. ముందుగా నామినేటెడ్ పదవుల భర్తీ చేసి, ఆ తర్వాత మంత్రివర్గ ప్రక్షాళన చేపట్టవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. డిసెంబర్ చివర లేదా జనవరిలో మార్పులు ఉండవచ్చన్నది కూడా ప్రస్తుతానికి ప్రచారమే. చంద్రబాబు ముందున్న అసలు సవాలు సమర్థత లేని మంత్రులను తప్పించడం మాత్రమే కాదు. శాఖలో మంచి పనితీరు చూపుతున్నప్పటికీ నియోజకవర్గంలో విభేదాలు పెంచుతున్నవారిని ఎలా నియంత్రించాలన్నది కూడా. కార్యకర్తలను పట్టించుకోకపోవడం, సొంత వర్గానికే ప్రాధాన్యం ఇవ్వడం, మిత్రపక్షాల నాయకులను దూరం పెట్టడం వంటి పరిణామాలు పార్టీకి నష్టం కలిగించవచ్చు. రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, అన్నమయ్య జిల్లాల రాజకీయ సమతుల్యత మరింత సున్నితమైన అంశం. ఇక్కడ ఒక మంత్రిని తప్పిస్తే ఆయన వర్గంలో అసంతృప్తి ఏర్పడవచ్చు. ఆ ఖాళీని ప్రత్యర్థులు ఉపయోగించుకోవచ్చు. 2029 ఎన్నికలకు ముందే స్థానిక విజయాలను అసెంబ్లీ ఎన్నికల బలంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్. సవిత పేర్లు డేంజర్ జోన్ చర్చల్లో వినిపిస్తున్నా, సత్యకుమార్ యాదవ్ విషయంలో శాఖ మార్పు ప్రచారం జరుగుతున్నా, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, డోలా బాల వీరాంజనేయస్వామి భవిష్యత్తుపై చర్చ సాగుతున్నా తుది నిర్ణయం ఇంకా స్పష్టం కాలేదు. మండిపల్లి విషయంలో ఎన్నికల విజయాలు, జిల్లా కేంద్రం వివాదం రెండూ కీలకంగా మారాయి. మంత్రివర్గ ప్రక్షాళన జరిగితే అది కేవలం కుర్చీల మార్పు కాకూడదు. ప్రభుత్వ పనితీరు మెరుగుపడాలి, కార్యకర్తలకు గుర్తింపు రావాలి, కూటమి భాగస్వాములకు సముచిత ప్రాధాన్యం దక్కాలి. ఇదే చంద్రబాబు ముందున్న అసలు లక్ష్యం. నవంబర్ 10 కేబినెట్ సమావేశం సాధారణంగా ముగిసినా, ఆ తర్వాత జరిగే రాజకీయ కసరత్తు మాత్రం అసాధారణ ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది. 2029 ఎన్నికల యుద్ధానికి ముందు చంద్రబాబు వేయబోయే వ్యూహాత్మక అడుగులే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

దేశ రాజకీయాల దిశను మార్చే శక్తి ఉన్న ఉత్తరప్రదేశ్‌లో మరో మహా రాజకీయ సమరానికి రంగం సిద్ధమవుతోంది. ఒకప్పుడు బీజేపీ విజయాలకు తిరుగులేని వేదికగా నిలిచిన యూపీలో ఇప్పుడు సమీకరణాలు మారుతున్నాయా? 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన ఊపుతో అఖిలేశ్ యాదవ్ దూకుడు పెంచుతుంటే.. యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. మోదీ సొంత నియోజకవర్గం వారణాసిలో ఎస్పీ విజయాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య నువ్వానేనా అన్నట్లు సాగిన పోటీ.. రాజకీయ వేడిని మరింత పెంచాయి. మరోవైపు దళిత ఓటు కోసం బీజేపీ, ఎస్పీ, మాయావతి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. రామమందిరం అంశం బీజేపీకి మళ్లీ రాజకీయ బలంగా మారుతుందా? మైనస్ అవుతుందా? ప్రజా సమస్యలే ఎన్నికల ఎజెండాను నిర్దేశిస్తాయా? కాంగ్రెస్‌తో అఖిలేశ్ బంధం నిలుస్తుందా? రాహుల్ చెలిమి గెలుపునకు బాటలు వేస్తుందా? అమిత్ షా వ్యూహాలు, యోగి నాయకత్వం ఏ దిశగా సాగుతాయి? 2027 యూపీ ఎన్నికలు కేవలం రాష్ట్ర అధికార పోరేనా? లేక రాహుల్-మోదీ రాజకీయ ఆధిపత్యానికి మరో కీలక వేదికగా మారనున్నాయా? ఈ ప్రశ్నల వెనుక దాగిన కుల సమీకరణాలు, రాజకీయ వ్యూహాలు, అధికార లెక్కలపై ప్రత్యేక విశ్లేషణ..!



యూపీ..బీజీ

సమరోత్సాహంలో రాహుల్

యోగి నాయకత్వం..

బీజేపీకి అసలు బలం ఇదేనా?

ఉత్తరప్రదేశ్.. దేశ రాజకీయాలను శాసించే శక్తికేంద్రం! ఇక్కడ అధికారం ఎవరి చేతుల్లోకి వెళ్తుందన్నది కేవలం రాష్ట్ర భవిష్యత్తునే కాదు.. జాతీయ రాజకీయాల దిశను కూడా ప్రభావితం చేయగలదు. అందుకే 2027 అసెంబ్లీ ఎన్నికలు ఇప్పటి నుంచే దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒకవైపు యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో బీజేపీ వరుసగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని వ్యూహాలు రచిస్తుంటే.. మరోవైపు 2024 లోక్‌సభ ఎన్నికల విజయోత్సాహంతో అఖిలేశ్ యాదవ్ పావులు కదుపుతున్నారు. ఈ ఇద్దరి మధ్య పోరు క్రమంగా రాజకీయ వేడిని పెంచుతోంది. ఇటీవల జరిగిన 11 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో బీజేపీ ఆరు, ఎస్పీ ఐదు స్థానాలు గెలుచుకోవడం పోటీ తీవ్రతను చాటింది. ప్రధాని మోదీ సొంత నియోజకవర్గం వారణాసిలో రెండు స్థానాలను ఎస్పీ కైవసం చేసుకోవడం ప్రత్యేక చర్చకు దారితీసింది. అయితే ఈ ఫలితాలే అసెంబ్లీ ఎన్నికల తీర్పునకు సంకేతం కావు. అయినప్పటికీ మారుతున్న రాజకీయ వాతావరణాన్ని విస్మరించలేం. కాంగ్రెస్‌తో అఖిలేశ్ పొత్తు కొనసాగుతుందా? రాహుల్ గాంధీ పాత్ర ఎంతవరకు ఉంటుంది? అమిత్ షా వ్యూహాలు, యోగి నాయకత్వం మధ్య సమన్వయం ఎలా సాగుతుంది? మాయావతి తన దళిత ఓటు బ్యాంకును తిరిగి సమీకరించగలరా? జాటవ్, జాటవేతర దళిత ఓట్లతో పాటు ముస్లిం మద్దతు, సంక్షేమ పథకాలు, రామమందిర అంశం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయి? అఖిలేశ్ వర్సెస్ యోగి పోరు రాష్ట్ర అధికారానికే పరిమితమవుతుందా? రాహుల్ వర్సెస్ మోదీ రాజకీయ ఆధిపత్యానికి యూపీ వేదికగా మారుతుందా? ఈ ప్రశ్నల చుట్టూ తిరుగుతున్న వ్యూహాలు, సామాజిక సమీకరణాలు, అధికార రాజకీయాల అసలు కథే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చకు కారణమవుతోంది!

- ప్రధాని మోదీకి అసలైన సవాల్
- కాంగ్రెస్‌తో కలిసి తలపడుతున్న ఎస్పీ
- గెలుపుకోసం చెమటోడుస్తున్న బీజేపీ
- ఉత్కంఠ రేపుతున్న సెమీఫైనల్ వార్

బీజేపీకి ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ అత్యంత గుర్తింపు పొందిన నాయకుడు. దాదాపు పదేళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. శాంతిభద్రతలు, సంక్షేమ పథకాల అమలు, హిందుత్వ రాజకీయాలు ఆయన ప్రచారంలో ప్రధాన అంశాలుగా ఉంటున్నాయి. 2017లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యోగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2022లోనూ పార్టీ తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంది. ఇప్పుడు 2027లో మరోసారి ప్రజల ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అయితే గత విజయాలే భవిష్యత్తు విజయాలకు హామీ ఇవ్వవు. స్థానిక సమస్యలు, నిరుద్యోగం, రైతుల ఇబ్బందులు, ధరల పెరుగుదల, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పట్టణాభివృద్ధి వంటి అంశాలు ఓటర్ల నిర్ణయాలను ప్రభావితం చేయవచ్చు. బీజేపీకి ఉన్న ప్రధాన బలం దాని సంస్థాగత నిర్మాణం. బూత్ స్థాయి కమిటీలు, పన్నా ప్రముఖ్ వ్యవస్థ, నియోజకవర్గాల వారీగా కుల సమీకరణాల పరిశీలన, అభ్యర్థుల ఎంపికలో మార్పులు.. ఇలా ఎన్నికల నిర్వహణలో పార్టీ ప్రత్యేక పద్ధతిని అనుసరిస్తోంది. కేంద్ర నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి కార్యకర్తల వరకు సమన్వయం సాధించేందుకు ప్రయత్నిస్తుంది. అయితే పార్టీ అంతర్గతంగా కేంద్ర నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం మధ్య సంబంధాలు ఎలా ఉంటాయన్నది కూడా చర్చనీయాంశం. యోగి స్వతంత్ర రాజకీయ ప్రాధాన్యత, అమిత్ షా ఎన్నికల వ్యూహాలు, మోదీ జాతీయ నాయకత్వ ప్రభావం.. ఈ మూడు అంశాల మధ్య సమన్వయం ఎన్నికల సమయంలో కీలకం కానుంది. కేంద్రం నుంచి వచ్చే వ్యూహాలకు రాష్ట్ర నాయకత్వం ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తుంది? అభ్యర్థుల ఎంపికలో ఎవరికి ఎంత పాత్ర ఉంటుంది? ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు యోగికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే యోగిని బలహీనపరిచేందుకు అమిత్ షా ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తున్నారనే వాదనలకు నిర్ధారిత ఆధారాలు లేవు. వాటిని రాజకీయ చర్చలుగానే చూడాలి. బీజేపీకి యోగి ముఖచిత్రం.. మోదీ జాతీయ ప్రభావం.. అమిత్ షా ఎన్నికల నిర్వహణ.. ఈ మూడు అంశాలు ఏ స్థాయిలో కలుస్తాయన్నది 2027 పోరులో పరిశీలించాల్సిన కీలక అంశం.

అఖిలేశ్ వ్యూహం.. కాంగ్రెస్‌తో బంధం నిలుస్తుందా?

2024 లోక్‌సభ ఎన్నికలు అఖిలేశ్ యాదవ్ రాజకీయ ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచాయి. ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాల్లో సమాజ్‌వాదీ పార్టీ 37, కాంగ్రెస్ ఆరు స్థానాలను గెలుచుకున్నాయి. మొత్తం 43 స్థానాలతో ఇండియా కూటమి గణనీయమైన ప్రాతినిధ్యం సాధించింది. మరోవైపు బీజేపీ 33 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాలు అఖిలేశ్‌కు కొత్త రాజకీయ ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఇప్పుడు అదే ఐక్యతను 2027 అసెంబ్లీ ఎన్నికల్లో కొనసాగించడం ఆయన ముందున్న పెద్ద సవాలు. కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగితే ముస్లిం ఓట్లలో ఐక్యతకు అవకాశం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో దళితులు, అగ్రవర్ణ ఓటర్లలోనూ మద్దతు పెంచుకునే అవకాశం ఉందని ఎస్పీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే సీట్ల పంపకం దగ్గరే అసలు సమస్య మొదలయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ రాష్ట్రంలో ఎక్కువ స్థానాలు కోరుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుండగా.. ఎస్పీ మాత్రం తన బలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిమిత స్థానాలకే అంగీకరించే పరిస్థితి ఉందనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు 150కి పైగా స్థానాలు కావాలనే ప్రచారం, ఎస్పీ 60 నుంచి 70 స్థానాలు మాత్రమే ఇవ్వవచ్చనే ఊహాగానాలు కూటమిలో చర్చకు కారణమవుతున్నాయి. ఈ సంఖ్యలపై అధికారిక తుది ఒప్పందం వెలువడే వరకు వాటిని నిర్ధారిత నిర్ణయాలుగా చూడలేం. బీహార్ వంటి రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై ఏర్పడిన విభేదాలు ప్రతిపక్ష కూటములకు ఇబ్బందులు కలిగించిన నేపథ్యంలో యూపీలోనూ అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రెండు పార్టీలపై ఉంది. మరోవైపు అఖిలేశ్ ముందున్న ప్రశ్న కేవలం కాంగ్రెస్‌తో పొత్తు కాదు. తన పీడీఏ (పిచ్డే, దళిత్, అల్పసంఖ్యాక్) సామాజిక కూటమిని ఎంత విస్తరించగలరన్నదే అసలు సవాలు. యాదవులు, ముస్లింలకు మించి ఇతర వెనుకబడిన వర్గాలు, దళితులు, బ్రాహ్మణులు సహా అగ్రవర్ణ వర్గాల్లో మద్దతు పెంచుకోవాల్సి ఉంటుంది. కొత్త సామాజిక వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంటుంది. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతుల్యత పాటించాల్సి ఉంటుంది. అయోధ్యలో ఫైజాబాద్ లోక్‌సభ స్థానాన్ని దళిత అభ్యర్థితో గెలుచుకోవడం ఎస్పీకి ఒక రాజకీయ అనుభవంగా నిలిచింది. ఈ నమూనాను మరిన్ని నియోజకవర్గాల్లో అమలు చేయగలదా అన్నది చూడాలి. అఖిలేశ్‌కు 2024 విజయాన్ని నిలబెట్టుకోవడం మాత్రమే సరిపోదు.. దాన్ని విస్తృత సామాజిక మద్దతుగా మార్చుకోవాల్సి ఉంటుంది. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు, పీడీఏ విస్తరణ, స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత.. ఈ మూడు అంశాలే ఆయన వ్యూహానికి పరీక్షగా నిలవనున్నాయి.

దళిత ఓటు.. అధికార పీఠాన్ని నిర్ణయించే శక్తి!

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో దళిత ఓటు అత్యంత కీలకమైనది. రాష్ట్ర జనాభాలో షెడ్యూల్డ్ కులాల వాటా సుమారు 21 శాతం. 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అనేక చోట్ల దళిత ఓటర్లు అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయగల స్థాయిలో ఉన్నారు. ఒకప్పుడు ఈ ఓటు బ్యాంకుపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతికి గట్టి పట్టు ఉండేది. 2007లో 206 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని పూర్తి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఎస్పీ.. ఇప్పుడు తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. 2022 ఎన్నికల్లో ఒక్క స్థానానికే పరిమితమైంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ పార్టీకి ఆశించిన ఫలితాలు దక్కలేదు. దీంతో దళిత ఓటు కోసం బీజేపీ, ఎస్పీ, కాంగ్రెస్‌తో పాటు ఆజాద్ సమాజ్ పార్టీ కూడా ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా జాటవ్, జాటవేతర దళిత వర్గాల మధ్య ఉన్న రాజకీయ వ్యత్యాసాలు ఎన్నికల సమీకరణాలను ప్రభావితం చేస్తున్నాయి. రాష్ట్రంలోని దళితుల్లో జాటవ్‌ల వాటా సుమారు 12 శాతం కాగా.. జాటవేతర ఎస్సీల వాటా సుమారు 9 శాతంగా అంచనా వేస్తున్నారు. మాయావతి సంప్రదాయ మద్దతుదారులుగా జాటవ్‌లు కొనసాగగా.. జాటవేతర వర్గాల్లో బీజేపీ తన మద్దతును విస్తరించుకుంది. 2017, 2022 ఎన్నికల్లో జాటవేతర దళితుల మద్దతు బీజేపీకి గణనీయంగా లభించింది. అయితే 2024 ఎన్నికల్లో ఈ పరిస్థితిలో మార్పు కనిపించింది. లోక్‌నీతి-సీఎస్‌డీఎస్ ఎన్నికల అనంతర అధ్యయనాలు జాటవేతర దళితుల్లో ఇండియా కూటమి మద్దతు పెరిగినట్లు సూచించాయి. రాజ్యాంగ పరిరక్షణ, రిజర్వేషన్ల భవిష్యత్తుపై జరిగిన ప్రచారం కూడా ఈ మార్పులో పాత్ర పోషించినట్లు విశ్లేషణలు పేర్కొన్నాయి. జాటవ్ వర్గంలోనూ ఎస్పీ కూటమికి మద్దతు పెరిగినప్పటికీ బీఎస్పీకి ఇంకా కొంత సంప్రదాయ మద్దతు ఉంది. ఈ ఓటు పూర్తిగా ఒకే పార్టీ వైపు వెళ్లలేదు. ఇదే 2027 ఎన్నికల్లో కీలకంగా మారనుంది. బీజేపీ తన పాత జాటవేతర మద్దతును తిరిగి సమీకరించుకోవాలని చూస్తోంది. ఎస్పీ జాటవ్, జాటవేతర వర్గాలను తన పీడీఏ కూటమిలో నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. మాయావతి తన సంప్రదాయ ఓటు బ్యాంకును తిరిగి సమీకరించుకోవాలని చూస్తున్నారు. ఆమె మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌కు మళ్లీ పార్టీ బాధ్యతల్లో ప్రాధాన్యత కల్పించడం కూడా ఈ ప్రయత్నంలో భాగంగా చర్చకు వస్తోంది. మరోవైపు నాగినా లోక్‌సభ స్థానం నుంచి గెలిచిన చంద్రశేఖర్ ఆజాద్ యువ దళితుల్లో తన ప్రభావాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారు. దళిత ఓటు ఇక ఒకే పార్టీకి పరిమితమైన శక్తి కాదు.. వేర్వేరు రాజకీయ శక్తుల మధ్య పోటీకి కేంద్రంగా మారింది. ఈ వర్గాల్లో ఎవరు ఎంత మద్దతు పొందుతారన్నది అనేక నియోజకవర్గాల్లో ఫలితాలను ప్రభావితం చేయవచ్చు.

యూపీ తీర్పు.. దేశ రాజకీయాలకు దిశానిర్దేశమా?

ఉత్తరప్రదేశ్.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అతిపెద్ద రాజకీయ శక్తికేంద్రం. 80 లోక్‌సభ స్థానాలున్న ఈ రాష్ట్రంలో 2024 ఎన్నికల ఫలితాలు బీజేపీకి కొత్త సవాళ్లు విసిరాయి. సమాజ్‌వాదీ పార్టీ 37, కాంగ్రెస్ 6 స్థానాలు గెలుచుకోగా.. బీజేపీ 33 స్థానాలకే పరిమితమైంది. ఈ పరిణామం ప్రతిపక్ష ఇండియా కూటమికి కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఇప్పుడు 2027 అసెంబ్లీ ఎన్నికలు మరో కీలక రాజకీయ పరీక్షగా మారుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుంటే.. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలం, హిందుత్వ రాజకీయాలు, సంక్షేమ పథకాల ప్రభావంపై చర్చ మొదలవుతుంది. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ విజయం సాధిస్తే.. ప్రతిపక్ష కూటమికి జాతీయ స్థాయిలో కొత్త ఊపు లభించే అవకాశం ఉంటుంది. ఈ పోరులో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పాత్ర, ఎస్పీతో పొత్తు, సీట్ల పంపకం కూడా కీలకం కానున్నాయి. అయితే యూపీ ఎన్నికలను కేవలం రాహుల్ వర్సెస్ మోదీ పోరుగా చూడలేం. రాష్ట్ర స్థాయిలో యోగి వర్సెస్ అఖిలేశ్ నాయకత్వమే ప్రధాన అంశం కాగా.. జాతీయ స్థాయిలో మోదీ ప్రభావం, రాహుల్ రాజకీయ పాత్ర చర్చనీయాంశాలవుతాయి. అభ్యర్థుల ఎంపిక, కుల సమీకరణాలు, దళిత ఓటు, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలు, ఓటర్ల జాబితా సవరణలు ఎన్నికల గమనాన్ని ప్రభావితం చేయవచ్చు. బీజేపీకి పటిష్టమైన సంస్థాగత వ్యవస్థ ఉంటే.. ఎస్పీకి 2024 ఫలితాలు కొత్త అవకాశాలను చూపించాయి. కాంగ్రెస్ కూటమిలో తన పాత్రను బలోపేతం చేసుకోవాల్సి ఉండగా.. మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ తన సంప్రదాయ ఓటు బ్యాంకును తిరిగి సమీకరించుకోవాల్సి ఉంది. అఖిలేశ్ వర్సెస్ యోగి పోరు యూపీ అధికారాన్ని నిర్ణయిస్తే.. ఆ ఫలితం రాహుల్, మోదీ నేతృత్వంలోని జాతీయ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? అన్నది ఆసక్తికరం. అయితే ప్రస్తుత ఫలితాల ఆధారంగా ముందస్తు నిర్ణయాలకు రావడం తొందరపాటే. అంతిమంగా ప్రజల తీర్పే కీలకం. 2027లో యూపీ ఓటర్లు ఎవరికి పట్టం కడతారు? ఏ సామాజిక సమీకరణాలు పనిచేస్తాయి? రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాలకు ఎలాంటి దిశ చూపుతారు? అన్నది ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.



మాయావతి మౌనం.. రామమందిరం చుట్టూ కొత్త ప్రశ్నలు!

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో మాయావతి పాత్రను పూర్తిగా విస్మరించలేం. గతంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన బీఎస్పీ ఇప్పుడు బలహీన స్థితిలో ఉన్నప్పటికీ.. దాని సంప్రదాయ ఓటు బ్యాంకు ఇంకా రాజకీయ ప్రాధాన్యత కలిగి ఉంది. మాయావతి ఒంటరిగానే పోటీ చేస్తానని ప్రకటించడం, బ్రాహ్మణ వర్గాలను ఆకర్షించేందుకు ప్రయత్నించడం, రాష్ట్రంలోని 75 జిల్లాల్లో పార్టీ నిర్మాణంపై సమీక్షలు నిర్వహించడం వంటి పరిణామాలు బీఎస్పీ వ్యూహంలో భాగంగా కనిపిస్తున్నాయి. ఆమె తన జాటవ్ ఓటు బ్యాంకును నిలబెట్టుకుంటే ఇతర పార్టీల సామాజిక సమీకరణాలపై ప్రభావం పడుతుంది. అయితే బీఎస్పీ ఓట్లు ఏ పార్టీకి బదిలీ అవుతాయనే ప్రశ్నకు ఒకే సమాధానం లేదు. కొన్ని ప్రాంతాల్లో ఎస్పీకి ప్రయోజనం కలిగించవచ్చు. మరికొన్ని చోట్ల బీజేపీకి అనుకూలంగా పరిస్థితులు మారవచ్చు. ఇదే సమయంలో బీజేపీ రాజకీయ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన రామమందిర అంశం కూడా మరోసారి చర్చకు వస్తోంది. అయోధ్య రామమందిర నిర్మాణం బీజేపీ హిందుత్వ రాజకీయాల్లో ప్రధాన ప్రచార అంశంగా నిలిచింది. రామమందిర నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా విరాళాల సేకరణ జరగడం, ఆలయ నిర్మాణం పూర్తవడం పార్టీకి రాజకీయంగా ప్రాధాన్యతను తెచ్చాయి. అయితే విరాళాల సేకరణ, ఖర్చుల వివరాలు, నిర్వహణకు సంబంధించిన పారదర్శకతపై అప్పుడప్పుడు వివాదాలు, విమర్శలు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈ అంశాలను బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రస్తావించే అవకాశం ఉంది. మరోవైపు రామమందిర నిర్మాణాన్ని తమ సాంస్కృతిక, మతపరమైన అజెండాలో భాగంగా బీజేపీ ప్రజల ముందుకు తీసుకెళ్లవచ్చు. అందువల్ల రామమందిరం అంశం 2027లో ఏ విధంగా ప్రస్తావనకు వస్తుందన్నది ఆసక్తికరం. గతంలో బీజేపీకి రాజకీయంగా ఉపయోగపడిన అంశమే ఇప్పుడు పాలన, ప్రజా సమస్యలు, విరాళాల వ్యవహారాలపై ప్రశ్నలతో కలిసి చర్చకు వస్తుందా? లేక హిందుత్వ ఓటు సమీకరణానికి మళ్లీ ప్రాధాన్యత లభిస్తుందా? అనేది ఎన్నికల ప్రచారంలో తేలనుంది. దీనితో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఓటు తొలగింపుల ఆరోపణలు, ఓటు చోరీ ప్రచారం కూడా చర్చలోకి రావచ్చు. ప్రతిపక్షాలు ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూస్తుంటే.. బీజేపీ మాత్రం తన ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత, సాంస్కృతిక గుర్తింపును ముందుకు తీసుకురావచ్చు. రామమందిరం, రాజ్యాంగం, రిజర్వేషన్లు, సంక్షేమం.. ఇవన్నీ ఒకే ఎన్నికల చర్చలో కలిసే అవకాశముంది. అయితే ఏ అంశం ఓటర్లపై ఎంత ప్రభావం చూపుతుందో ఇప్పుడే నిర్ణయించడం సాధ్యం కాదు.

వరుణుడు విజయాన్ని ఆపలేకపోయాడు

• కివీస్‌పై భారత్ ఉత్కంఠ విజయం
• 2-0 ఆధిక్యంతో సిరీస్‌లో ముందడుగు!

న్యూజిలాండ్ గడ్డపై భారత జట్టు మరోసారి పేస్ పవర్ చూపించింది. వర్షం పదేపదే అంతరాయం కలిగించిన రెండో వన్డేలో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో 4 పరుగుల తేడాతో సంచలన విజయం అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ భారత బౌలర్ల ధాటికి 134 పరుగులకే కుప్పకూలింది. గుర్నూర్ బ్రార్ నిప్పులు చెరిగే బంతులతో నాలుగు వికెట్లు పడగొట్టి కివీస్ పతనాన్ని శాసించగా, జెకిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లతో చెలరేగారు. డారిల్ మిచెల్ ఒంటరి పోరాటంతో అర్ధశతకం సాధించినా జట్టును ఆదుకోలేకపోయాడు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగగా, విరాట్ కోహ్లీ 7 పరుగులకే పెవిలియన్ చేరాడు. అయితే రోహిత్ శర్మ (23), శ్రేయస్ అయ్యర్ (30) కీలక ఇన్నింగ్స్‌లతో పోరాటానికి ఊపిరి పోశారు. చివర్లో కేఎల్ రాహుల్ (26 నాటౌట్) బాధ్యతాయుతంగా ఆడాడు. 26 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసిన దశలో మళ్లీ వర్షం రావడంతో మ్యాచ్ నిలిచిపోయింది. డీఎల్ఎస్ లెక్కల్లో భారత్‌కు విజయం ఖాయమైంది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా 20తో తిరుగులేని ఆధిక్యం సాధించింది.





పాంటింగ్ రికార్డు బద్దలు..
కోహ్లీ మరో చరిత్ర!

న్యూజిలాండ్‌తో రెండో వన్డేలో విరాట్ కోహ్లీ బ్యాట్ పెద్దగా మెరవకపోయినా రికార్డుల వేట మాత్రం ఆగలేదు. వెల్లింగ్టన్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 135 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగగా, కోహ్లీ కేవలం 7 పరుగులకే వెనుదిరిగాడు. అయితే ఇన్నింగ్స్ ఆరంభంలోనే కొట్టిన ఫోర్ అతడికి చరిత్రలో ప్రత్యేక స్థానం కల్పించింది. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా కోహ్లీ అవతరించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ (1,971) పేరిట ఉండగా, కోహ్లీ 1,978 పరుగులతో అతడిని అధిగమించాడు. పాంటింగ్ 51 మ్యాచ్‌ల్లో 50 ఇన్నింగ్స్‌లు ఆడి ఈ ఘనత సాధించగా, కోహ్లీ కేవలం 38 ఇన్నింగ్స్‌ల్లోనే అతడి రికార్డును బద్దలు కొట్టడం విశేషం. సచిన్ టెండూల్కర్ 1,750 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో కోహ్లీ ముందు మరో అరుదైన మైలురాయి ఎదురుచూస్తోంది. న్యూజిలాండ్‌పై వన్డేల్లో 2,000 పరుగులు సాధించిన తొలి ఆటగాడిగా నిలిచే అవకాశం అతడికి ఉంది. తొలి వన్డేలోనే మూడో స్థానంలో 13 వేల పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచిన కోహ్లీ, ఇప్పుడు మరో చరిత్రకు అడుగు దూరంలో ఉన్నాడు. ఫామ్ ఉన్నా లేకున్నా.. రికార్డుల రారాజు కోహ్లీ జోరు మాత్రం తగ్గడం లేదు!

సిక్సర్ల సుల్తాన్‌గా రోహిత్



అఫ్రిది రికార్డు బద్దలు!

న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మరోసారి తన సిక్సర్ల సత్తా చాటాడు. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన రెండో వన్డేలో 28 బంతుల్లో 23 పరుగులు చేసిన రోహిత్ రెండు ఫోర్లు, రెండు భారీ సిక్సర్లతో జట్టు విజయానికి శుభారంభం అందించాడు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న అరుదైన రికార్డును బద్దలు కొట్టాడు. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. 34 ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ ఇప్పటివరకు 51 సిక్సర్లు కొట్టగా, అఫ్రిది 35 ఇన్నింగ్స్‌ల్లో 50 సిక్సర్లతో రెండో స్థానానికి పరిమితమయ్యాడు. క్రిస్ గేల్ 45 సిక్సర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై అత్యధిక సిక్సర్ల రికార్డు కూడా రోహిత్‌కు చేరువలోనే ఉంది. గేల్ 87 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉండగా, రోహిత్ 85 సిక్సర్లతో వెంటాడుతున్నాడు. మరో మూడు సిక్సర్లు బాదితే ఈ రికార్డును కూడా అధిగమించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే వర్షం అంతరాయం కలిగించిన రెండో వన్డేలో భారత్ డీఎల్ఎస్ పద్ధతిలో నాలుగు పరుగులతో గెలిచి సిరీస్‌లో 20 ఆధిక్యం సాధించింది. రికార్డుల వేటలో రోహిత్ జోరు చూస్తుంటే గేల్ సింహాసనానికీ ముప్పు తప్పేలా లేదు!

కివీస్ గడ్డపై పేసర్ల పంజా.. భారత్‌కు కొత్త పరీక్ష!

వెస్టిండీస్‌లో దెబ్బలు.. న్యూజిలాండ్‌లో వికెట్ల వేట!

భారత ఫాస్ట్ బౌలర్లకు వరుసగా రెండు భిన్నమైన క్రికెట్ అనుభవాలు ఎదురయ్యాయి. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌లో జెకిబ్ నబీ, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేసి ఒక్కో మ్యాచ్ ఆడినా వికెట్ తీయలేకపోయారు. బ్యాటింగ్‌కు స్వర్గధామంగా మారిన పిచ్‌లపై భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే న్యూజిలాండ్ పర్యటనలో సీన్ పూర్తిగా మారిపోయింది. పచ్చికతో కూడిన పిచ్‌లు, పాత బంతికీ లభిస్తున్న స్వింగ్, అనూహ్య బౌన్స్‌తో కివీస్ బ్యాటర్లు విలవిల్లాడుతున్నారు. రెండు వన్డేల్లోనూ న్యూజిలాండ్ 200 పరుగుల మార్కును దాటలేకపోయింది. అన్షుల్ కాంబోజ్ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ప్రత్యర్థులను కట్టడి చేస్తుండగా, గుర్నూర్ బ్రార్ వేగం, ఎత్తైన బౌన్స్‌తో వికెట్ల వేట సాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా బ్రార్ మెరవడం విశేషం. అయితే పిచ్‌ల సహకారమే విజయమా? బౌలర్ల ప్రతిభే అసలైన బలమా? అన్నది కీలక ప్రశ్న. దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న ప్రపంచకప్‌కు ముందు భారత పేస్ దళం కూర్పు ఇంకా తేలాల్సి ఉంది. బుమ్రా, హార్దిక్ స్థానాలు దాదాపు ఖాయమైనా మిగిలిన నాలుగు బెర్తుల కోసం పోటీ రసవత్తరంగా మారింది. అనుకూల పరిస్థితుల్లో విజృంభించడం కాదు.. అన్ని పిచ్‌లపై సత్తా చాటడమే ప్రపంచకప్‌కు అసలైన సన్నాహకం!





హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తున్న సూర్య!

'సీన్'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ ఓపెనింగ్స్‌తో కొత్త రికార్డు!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటుతున్నారు. ఈ ఏడాది ఇప్పటికే 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాలతో విజయాలు అందుకున్న ఆయన.. ఇప్పుడు 'సీన్'తో హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. నవంబర్ 6న థియేటర్లలో విడుదలైన ఈ క్రైమ్ కామెడీ డ్రామా తొలి రోజే సూర్య కెరీర్‌లో 2026కు సంబంధించి అత్యధిక ఓపెనింగ్ సాధించి ట్రేడ్ వర్గాలను ఆకర్షించింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నజ్రియా నజీమ్, నస్లెన్ కీలక పాత్రలు పోషించారు. రెండో రోజు వసూళ్లు కూడా ఆశాజనకంగా ఉండటంతో శనివారం సుమారు రూ.20 కోట్ల కలెక్షన్లు రావచ్చని ప్రాథమిక అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఏడాది సూర్య రెండో రోజు వసూళ్ల రికార్డును అధిగమించాలంటే భారత్‌లో రూ.24.15 కోట్ల నెట్ కలెక్షన్లు దాటాల్సి ఉంటుంది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' మొదటిరోజు రూ.15.35 కోట్లు, రెండో రోజు రూ.22.25 కోట్లు వసూలు చేయగా.. 'కరుప్పు' వరుసగా రూ.15.5 కోట్లు, రూ.24.15 కోట్లు సాధించింది. ఇక 'సీన్' కథ విషయానికొస్తే.. క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌బరాజ్ ఉద్యోగానికి రాజీనామా చేయాలనుకుంటాడు. కానీ పైఅధికారి అంగీకరించడు. ఇంతలో తాను గతంలో అరెస్టు చేసిన ఓ కరడుగట్టిన నేరస్థుడి నేరపద్ధతులనే అనుసరిస్తూ కొత్త సీరియల్ కిల్లర్ రంగంలోకి దిగడంతో కథ ఊహించని మలుపులు తిరుగుతుంది. తన పాత దర్యాప్తుపై ప్రశ్నలు తలెత్తడంతో ఇన్‌బరాజ్ మళ్లీ వేట మొదలుపెడతాడు. క్రైమ్, కామెడీ, ఉత్కంఠతో పాటు సర్‌ప్రైజ్ క్యామియోలు సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పుడు వారాంతపు వసూళ్లు, ప్రేక్షకుల ఆదరణే సూర్య హ్యాట్రిక్ విజయాన్ని ఖరారు చేయనున్నాయి!

రుక్మిణి రాకముందు
కృష్ణుడి కథే వేరు!

పదేళ్లు వెనక్కి వెళ్లిన నితిన్ యంగ్ లుక్‌తో అదరగొట్టిన గ్లింప్స్!

బ్లాక్‌బస్టర్ 'కోర్ట్'తో నిర్మాణ రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేచురల్ స్టార్ నాని సమర్పణలో వస్తున్న మరో ఆసక్తికరమైన ప్రేమకథా చిత్రం 'అలియాస్ రుక్మిణి' ప్రేక్షకుల్లో కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. దండోరా ఫేమ్ మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యంగ్ హీరో నితిన్ కృష్ణుడిగా సరికొత్త అవతారంలో కనిపించబోతున్నారు. దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఆఫియా సయ్యద్ కథానాయికగా నటిస్తున్నారు. తాజాగా విడుదలైన ప్రమోషనల్ వీడియో సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. రుక్మిణి జీవితంలోకి అడుగుపెట్టకముందు కృష్ణుడు ఎలా ఉండేవాడన్న ఆసక్తికరమైన కోణాన్ని ఈ వీడియో పరిచయం చేసింది. దర్శకుడు మురళీకాంత్, రుక్మిణి పాత్రలో నటిస్తున్న ఆఫియా సయ్యద్‌తో కృష్ణుడి యవ్వన రోజుల గురించి మాట్లాడుతుండగా.. ఒక్కసారిగా తెరపై నితిన్ ఎంట్రీ ఇస్తారు. దాదాపు పదేళ్లు వెనక్కి వెళ్లినట్లుగా కనిపిస్తున్న ఆయన లుక్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందిస్తోంది. చక్కగా సర్దిన జుట్టు, పలుచటి మీసం, మస్టర్డ్ ఎల్లో టీషర్ట్‌తో అమాయకమైన కుర్రాడిలా నితిన్ కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది. చేతిలో పెన్ను పట్టుకుని ఏదో ఆలోచనల్లో మునిగిపోయిన యువకుడిగా ఆయన హావభావాలు పాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. నితిన్, ఆఫియా జోడీ తెరపై ఎలాంటి రొమాంటిక్ మ్యాజిక్ పండించనుందోనన్న ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'రుకు రుకు రుక్మిణి' తొలి పాటతో సంగీత ప్రమోషన్లకు శ్రీకారం చుట్టిన చిత్రబృందం, విజయ్ బుల్గానిన్ స్వరాలతో ప్రేమభావాలను పలకరించింది. తాజా గ్లింప్స్‌తో కృష్ణుడి మరో కోణాన్ని చూపించిన మేకర్స్.. డిసెంబర్ 4న థియేటర్లలో ఈ ప్రేమకథను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తానికి యంగ్ కృష్ణుడిగా నితిన్ మేకోవర్ ఇప్పుడు సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది!



సీతగా శాంతం.. పోలీస్‌గా ఉగ్రరూపం!

రూ.200 కోట్ల 'ఓం'లో సాయిపల్లవి విశ్వరూపం!

వెండితెరపై సహజమైన నటనతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టే సాయిపల్లవి ఇప్పుడు మరో సంచలనానికి సిద్ధమవుతోంది! ఒకవైపు భారీ ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ'లో సీతమ్మగా ప్రశాంతతను, పవిత్రతను ఆవిష్కరిస్తున్న ఈ నేచురల్ బ్యూటీ.. మరోవైపు పవర్‌ఫుల్ పోలీస్ అధికారిణిగా యాక్షన్ అవతారం ఎత్తబోతోంది. ఇద్దరు దిగ్గజ నటులు నటిస్తున్న 'రామాయణ'లో తనదైన అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న సాయిపల్లవి.. ఇప్పుడు ధనుష్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓం' చిత్రంతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమైంది. ఏకంగా రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా నవంబర్ 20న థియేటర్లలో సందడి చేయనుంది. భారీ చిత్రాల నిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారుతున్న సాయిపల్లవి.. 'ఓం'లో ఎర్రచందనం మాఫియా అంతు చూసే పవర్‌ఫుల్ పోలీస్ అధికారిణిగా కనిపించనుంది. అక్రమ దందాలకు ఎదురొడ్డి నిలిచే ధైర్యవంతురాలైన అధికారిణి పాత్రలో ఆమె నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందనే అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ఆమె క్యారెక్టర్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పటివరకు ప్రేమకథలు, భావోద్వేగ ప్రధాన పాత్రల్లో మెప్పించిన సాయిపల్లవి.. ఈసారి ఖాకీ దుస్తుల్లో ఎలాంటి యాక్షన్ చూపించబోతోందన్న ఆసక్తి సినీ అభిమానుల్లో పెరుగుతోంది. ఒకవైపు సీతమ్మలోని సౌమ్యత.. మరోవైపు మాఫియాను వేటాడే పోలీస్ అధికారినిలోని ఉగ్రరూపం.. ఇలా రెండు విభిన్న పాత్రలతో తన నటనా వైవిధ్యాన్ని చాటేందుకు సిద్ధమవుతోంది. ధనుష్‌తో సాయిపల్లవి కాంబినేషన్ కూడా సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. భారీ బడ్జెట్, పవర్‌ఫుల్ పాత్ర, యాక్షన్ నేపథ్యం కలిసిన 'ఓం' ప్రేక్షకులకు ఎలాంటి థియేట్రికల్ అనుభూతిని అందిస్తుందో చూడాలి. నవంబర్ 20న సాయిపల్లవి ఖాకీ పవర్ వెండితెరపై ఎలా పేలుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు!



సురేఖావాణి చుట్టూ డిజిటల్ దుమారం!

ప్రైవేట్ కంటెంట్ లీక్ కలకలం మిస్టరీ మ్యాన్ ఫొటోలతో మరో సంచలనం!

టాలీవుడ్ నటి సురేఖావాణి చుట్టూ ఇప్పుడు సోషల్ మీడియాలో ఊహించని వివాదం రాజుకుంది. ఒకవైపు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా హ్యాక్ అయిందని, వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు తన అనుమతి లేకుండా ఆన్‌లైన్‌లో ప్రచారమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుండగా.. మరోవైపు ఓ మిస్టరీ వ్యక్తితో ఉన్నట్లు కనిపిస్తున్న కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్ కావడం కొత్త చర్చకు తెరలేపింది. తన వ్యక్తిగత కంటెంట్‌ను ఎవరి అనుమతి లేకుండా షేర్ చేయడం తీవ్రమైన ఉల్లంఘనగా పేర్కొన్న సురేఖావాణి.. మీమ్ పేజీలు, మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు, వ్యక్తులకు గట్టి హెచ్చరిక జారీ చేసింది. ఆ ఫొటోలు, వీడియోలను వెంటనే తొలగించాలని, మళ్లీ ఎక్కడా రీపోస్ట్ చేయవద్దని స్పష్టం చేసింది. అనధికారికంగా కంటెంట్‌ను ప్రచారం చేస్తున్న వారి వివరాలను సేకరిస్తున్నానని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ప్రకటించింది. ఇదిలా ఉంటే, తాజాగా ఓ గుర్తుతెలియని వ్యక్తితో సురేఖావాణి ఉన్నట్లు కనిపిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఆ వ్యక్తి ఎవరన్నదానిపై నెటిజన్లలో ఆసక్తి పెరగగా.. అసలు ఫొటోలేనా? లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సృష్టించిన నకిలీ చిత్రాలా? అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే వాటి నిజానిజాలపై ఇప్పటివరకు స్పష్టత లేదు. సురేఖావాణి స్పందన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. సినిమాల్లో తనదైన కామెడీ, సహజ నటనతో గుర్తింపు తెచ్చుకున్న ఈ నటి.. సోషల్ మీడియాలోనూ స్టైలిష్ ఫొటోలతో అభిమానులను అలరిస్తుంటారు. ఇప్పుడు ఆమె చుట్టూ నెలకొన్న ఈ డిజిటల్ దుమారం మరోసారి వ్యక్తిగత గోప్యత, ఏఐ దుర్వినియోగంపై చర్చను ముందుకు తెచ్చింది. సెలబ్రిటీ అయినంత మాత్రాన వ్యక్తిగత జీవితంపై హద్దులు చెరిపేయడం సమంజసం కాదన్న ప్రశ్న ఈ ఘటనతో తెరపైకి వచ్చింది.



This newspaper is Owned and Published by **GUNDEBOINA VENKANNA** from 2-7-76, GURUKRUPA COMPLEX, UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500047. Phone Number: 9440906108. Editor: **GUNDEBOINA VENKANNA** and Printed at 1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500010. PRGI REGD No.: **TGBIL/26/A6717**. www.rajyasamskarana.com.